16 పేజీలు సంపుటి 6 - సంచిక 14 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 1.1.77 1 రూపా

కాగడా

* తారకన్న పగటికల : స్పెషల్ న్యూస్
* రాజా హిట్టయిందా? అయ్యోరామ!
* కురుక్షేత్రం : కర్ణ : కొత్త సంగతులు
* గాలికబుర్లు : ఎడిటర్స్ మెయిల్



పద్మప్రియతో రగడ: దాసరి ఛాలెంజ్

'బట్టలువిప్పెయ్' - జయమాలిని గోల

పరకాయ ప్రవేశం



ఆడపిల్లని ఆక్రమించుకోవడం వేరు. ఆడపిల్ల రెడీకావడం వేరు ఇంతగా రెడీ అవడం అంటే ఆమెకుకూడా అంతయుమ్మరమైన కోరికుండాలి. జయచిత్ర సిట్యుయేషన్‌కు తగ్గట్టు ఎడ్జస్టు కాగలదన్నది నిరూపిస్తోంది కృష్ణ కౌగిలిలో! 'సావాసగాళ్ళు'లో మనం చూడబోతున్న కొంత కొక్కోక శాస్త్రం!

నాబొంద - కర్ణ గురించీ కురుక్షేత్రం గురించీ అడక్కండి బాబయ్యా! మరీ యిరోచనాలై పోతాయి యిలాటి ప్రశ్నలువింటుంటే - బల్లికి పురుగు దొరికిపోయినట్టయి పోయిందనుకోండి బతుకు విశ్రాప్రశ్నతో

- రావుగోపాలరావు

హల్లో! రావుగోపాలరావుగారూ! నమస్కారం—రావువారు—పరిశుద్ధ మనస్కులు....

ఏంటి బాబయ్యా! పొద్దున్నే వచ్చేసి ములగ చెట్టెక్కించేస్తున్నారు! ఎక్కడికి తోసేద్దామని?!

ములగచెట్టని ఎందుకనుకోవాలి? ఊకు చెట్టని అనుకోవచ్చుగా?

అయ్యా! బాబయ్యా! ఏంటో సెలవిస్తున్నారు. యీ యిండస్ట్రీలోనా ఊకు చెట్లు! అన్నీ ములగచెట్లే—మీకు తెలియందేముంటుంది బాబయ్యా!

అయినా నేను మిమ్మల్ని ములగచెట్టు ఎక్కించాల్సిన అవసరం ఏముంటుంది?!

అమ్మమ్మా! అలా సెలవివ్వకండి మరి. అవసరాన్నిబట్టీ అవకాశాన్నిబట్టీ ఎవరు దేనైనా ఎక్కించేస్తున్నారీ మధ్య. ఎక్కిస్తే ఎక్కడం ఎలాగూ తప్పదనుకోండి—ఎక్కిన దాన్నుంచి జాగ్రత్తగా దిగేప్పటికే పడుతున్నాం ముప్పు తిప్పలూ!

ఒకవేళ ఎవరేనా ఎక్కిస్తే మాత్రం మీరెందుకెక్కాలి? నేనెక్కను అని చెప్పేయ్యవచ్చుగా?

ఎక్కమని అడిగినతర్వాతా ఎక్కించేసిన తర్వాతా దిగడం అంతసులభం కాదంటున్నాను బాబయ్యా! అంతే! ఏంటి ఏదో విడ్డూరంగా వుంది—నన్ను మీభాషలోకి లాగేశారు నాకాంశస్‌లో నేనుండగానే!

నాభాష అనేది ఒకటివుందా ఏదైనా! అందరిదీ తెలుగే గదా?

అదే చిత్రం! లేకపోతే—యీ ఎక్కడాలూ దిగడాలూ ఏంటిచెప్పండి, మీ భాష కాకపోతే! ఏంటో వచ్చేసింది మిమ్మల్ని చూడగానే నాకూ ఆభాష! అమ్మమ్మ! మరోలా అనుకోకండి—ఆభాష అలా ప్రవాహంలా వాడెయ్యడంకూడా ఓబర్తుగిఫ్టే మరి! అక్కడే కదా మరి—దీనమ్మ—ఏం రాసినా భరించేస్తాం! చదివేస్తాం!!

మీరు నన్ను ములగ చెట్టెక్కించేస్తున్నారిప్పుడు!

మీరు దిగ గలరు. కావాలనుకుంటే అవసరం అనుకుంటే మళ్ళీ ఎక్కనూ గలరు. మన్ది అలాకాదుగదయ్యా! యీడమ్మ-యిట్టామాట్టాడతాడా అని నడీధిలోకి లాగేస్తారు శ్రేయోభిలాషులంతా చుట్టూ చేరిపోయి!

శ్రేయోభిలాషులంటున్నారు — ఎవరైనా తటస్థపడ్డరా యీమధ్య?

అదేంటి బాబయ్యా! ప్రతిమనిషికీ—పుట్టాలేగాని—పుట్టింతర్వాత చచ్చేంత వరకూ వుంటూనే వుంటారు శ్రేయోభిలాషులు! వాళ్ళు వేరే పుట్టక్కర్లేదు మనకోసం ఎప్పుడో ముందు పుట్టేసే వుంటారు పుచ్చకాయకి గింజలొచ్చేసినట్టు!

మీధోరణి చూస్తుంటే శ్రేయోభిలాషులు ఎక్కువై పోయినట్టు కనిపిస్తోంది?

శ్రేయోభిలాషులేంటి—అది కావాలి యిదికావాలని అడగొచ్చే వాళ్ళేంటి—చచ్చిపోతున్నాననుకో బాబయ్యా! నువ్వు యిలాటి సినిమాల్లో చెయ్యకూడమఅనీ యిలాటి సినిమాల్లోనే చెయ్యి అనీ పనిగట్టుకొచ్చి చెప్పేస్తూంటారు కొందరు. అళ్ళు చెప్పేవి కరక్టా మనంచేసేవికరక్టా తెలియక చచ్చిపోతున్నాననుకోండి. గూట్లోపెట్టిన సబ్బుబిళ్ళ ఉడతెత్తుకుపోయిందా కాకెత్తుకుపోయిందా అన్నది తేలక మా ఆవిడ కంగారు పడిపోయినట్టు!

ఏదెందుకు చెయ్యాలో ఏదెందుకు చెయ్యకూడదో మీకు తెలియదనా వాళ్ళ ఉద్దేశం?

నిజం చెప్పాలంటే ఎవడికీ ఏదీ తెలియదు, నమ్మండి! కాని వాడికి తెలియంది అందరికీ తెలుసు! అదే ఫార్సు మరి! కొబ్బరికాయలోకి నీళ్ళుచేరిపోయినట్టు నిద్దరలేచేప్పటికి టన్ను బరువు తూగి పోతున్నాయనుకోండి సలహాలు! ఏంటి—నేను నిజంగా చేతకాక చెడిపోతున్నానా—లేకపోతే యింతమంది శ్రేయోభిలాషులేంటన్నది తేలడంలేదు! వర్షం కురిసిన తరవాత కప్పల్ని ఆశ్రయించుకుని బతికే చెరువు బతుకై పోయిందనుకోండిప్పుడు నాబతుకు!

అది సరేకాని—అసలు విషయం మరచిపోయాను. నటనలో మీరూ నాగభూషణంగారూ సమఉజ్జీలే అయినా ఏమాత్రం కాంపిటీషనూ ఫీలవకుండా మీరు నాగభూషణంగారిఅభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారట!

కొంప ముంచేశావుగదయ్యా! ఇదేంటి కొత్త న్యూస్! ఆయనేంటి—ఆయన అభివృద్ధికి నేను సాయపడ్డమేంటి? యింటే చితగ్గొట్టేస్తాడు నాగభూషణం!

లేదు రావుగారూ! అనుకుంటున్నారు జనం!

ఇంటో భోంచేసెళ్ళిపోయి నాకు సహకరించానని చెప్పేశాట్ట యీమధ్య నామిత్రుడొకడు! అలావుంది మీరు అంటున్నది. ఆయనెక్కడా — మనం ఎక్కడా? మహానటుడు గదయ్యా!?

బాలయ్యగారి పిక్చర్లో మిమ్మల్ని అడిగిన పాత్ర ఆయనకు యిప్పించారట? అలాగే మరికొన్ని చిత్రాల్లో కూడా!? అవునా?

అయ్యబాబోయ్'ఉడతరాముడికిసాయం చేసిందంటే ఒప్పుకోవచ్చు గాని యిదెక్కడి అభాండం బాబయ్యా! బాలయ్యగారే ఆయన్ని వేసుకున్నారు. నేను చెయ్యనని చెప్పలేదుగానిఆయన మనం అడిగిన డబ్బివ్వలేనన్నారు! అంతే!

అదాసంగతి! అంటే నాగభూషణంగారు మీకంటె తక్కువ డిమాండ్‌లో పడిపోయారన్నమాట యిప్పుడు?

ఇదే మరతపేచీఅంటారు గదయ్యా! నేనడిగిందాయన యివ్వలేకపోయారంటే నాగభూషణంగారు తక్కువకి ఒప్పేసుకుంటున్నారనా అర్థం! మీరు తెల్లగా వుంటారంటే మీపక్కాయన నల్లగా వుంటాడనా!

రాజుగారి పెద్దభార్య పతివ్రత అంటే చిన్నభార్య మీద సహజంగా సందేహం వస్తుంది గదా?

చిన్న భార్యకూడా పతివ్రతే కావచ్చుగా?!

కాని పెద్ద భార్యను పతివ్రత అన్నతర్వాత చిన్న భార్య దెబ్బతిన్నట్టే గదా!?

నాగభూషణంగారెంత కొప్పుకున్నారో నాకు తెలియదు బాబయ్యా! నాకంటె తక్కువకి ఒప్పుకున్నారని ఎందుకనాలి! బాలయ్యగారిమీద అభిమానంతో ఊరికే చెయ్యచ్చుగా! అదేంటి—అంతాయనమీద యిల్లాటి డిస్కషనే బాగుండదు నాకు! ఛా! ఛా!

బాగుంది! మరి మీరూ చెయ్యచ్చుగా కొంచెంగాతీసుకునో ఉచితంగానో బాలయ్యగారి చిత్రంలో ఆయన అడిగినప్పుడు! బాలయ్యగారిమీద మీకు మాత్రం లేదా అభిమానం?

నేను అభిమానం చూపించాను బాబయ్యా—కాని యిప్పుడు నారేటు పెరిగిందంటే ఆయనా అభిమానం చూపించొచ్చుగా! ఏరే ఎళ్ళిపోతాడేంటి నేనడిగింది యివ్వలేనని!

అదే నేనంటున్నది. ఆయనిచ్చిన దానికి నాగభూషణం ఒప్పుకున్నట్టే గదా మరి!

అంతేగా మరి!—బాబయ్యా—నోరు జారిపోయాను—పొరపాటు—అంతే ఎలాగొట్టి? ఎప్పటికీ కాదు, ఆయన ఎక్కువే పుచ్చుకుని వుంటారు!

ఆవిషయం ఒదిలేద్దాం! ఈమధ్య యిన్ని తుఫాన్లు వచ్చాయి గదా? మీరేం చేశారు ప్రజలకి?

మనం ఏంచేస్తాం బాబయ్యా! వుంటే స్టూడియో గోడల్లో—లేకపోతే వచ్చేపోయే వాళ్ళ తలనొప్పి సోదినుంచి తప్పించుకుందుకు—లేనని చెప్పేయ్యమని సొంతగది గోడల్లో!

లేనని ఎందుకు చెప్పిస్తారు వచ్చే పోయే వాళ్ళకి?

మీరడగ్గూడదు. నేను చెప్పకూడదు. తీనేస్తున్నారనుకోండి నాడబ్బూ నన్నూ కూడా. బాబయ్యా! సంవత్సరానికి లక్ష రూపాయలుదాకా విరాళాలు యివ్వాలి నేను!

(తరువాయి 15 వ పేజీలో)

ముఖచిత్రాలు :- పి. ఎ. పి. వారి 'అత్తవారిల్లు'లో ప్రభ : సారధితో కె. విజయ

స్పెషల్ న్యూస్



వయస్సులోవున్న కుర్రాడు ఒంటరిగా పట్టుకుని రక్కి పీకి నలిపేస్తుంటే తొందర్లోవున్న ఆడపిల్ల శృంగారంలో ఎంత జీళ్ళపాకం రాల్చగలదో యిప్పటికే అనేక చిత్రాల్లో 'ఎక్స్‌పీరియన్స్‌డ్' గా నిరూపించుకుంది కుమారి రోజారమణి! పచ్చి పదహారేళ్ళ వయస్సున్న పిల్లతో తొలిసారి శృగారం పాతికేళ్ళ ప్రౌఢతో పదిసార్లు సాగించినంత సంతృప్తిని ప్రసాదిస్తుంది అబ్బాయిలకు. ఎం. ఎస్. రెడ్డి సమర్పించు 'ముత్యాలపల్లకి'లో చూడవచ్చు తడీ వేడీ సమపాళ్ళలో పొంగే యీ రసవద్ఘట్టాన్ని ప్రేక్షకులు!!

ప్రముఖ తారజయవాణి బంగళా—

ఆరోజు షూటింగున్న నిర్మాతా ఆయన కారూ రెండూ వైట్ చేస్తున్నాయి. ఆమె మేకప్ రూమ్‌లో వుంది. కాల్‌షీట్లకోసం, కొత్తపిక్చర్లలో ఆమె ఆమోదం తీసుకోవడం కోసం, మరో నాలుగైదు కార్లూ నలుగురైదుగురు నిర్మాతలు కూడా వైటింగ్!

బయట గేటుదగ్గర జనం గుంపులుగా నిలబడి వున్నారు జయవాణి దర్శనం కోసం. వాళ్ళనిమోసుకొచ్చిన టూరిస్టు బస్సులు కొంతసేపు విశ్రాంతి తీసుకుంటున్నాయి నిద్రపోతూ. ఒక టాక్సీలో, ఒక కార్లో నలుగురైదుగురుదిగారు. ఘూర్కా గేటు తెరిచాడు శాల్యూట్‌చేస్తూ. గేటు దగ్గర జనంలో ఒకడడిగాడు యీ కొత్తగా దిగిన వాళ్ళని 'మీరెవరుసార్' అని. ఒకాయన సగర్వంగా చెప్పాడు 'ప్రెస్' అని. ఆమాటకర్థం చాలామందికి తెలియ లేదుగాని అందులో చదువుకున్న వాడొకడు ఎక్స్‌ప్లెయిన్ చేశాడు పత్రికలవాళ్ళు అని.జనం యింకాఏదోఅడగబోతుండగానే 'ప్రెస్' లోపలకు వెళ్ళిపోయింది!

ఒక గంట గడిచాక జయవాణి మంద స్మిత వదనంతో ఫుల్‌మేకప్‌తో అపర రంభలా నిర్మాతలకు విష్‌చేస్తూనేబయటకు వచ్చేసింది జనానికి దర్శనం యివ్వడానికి. వినయ విధేయతలతో నమస్కరించింది. అంతా సంతృప్తిగా ఫీలయి 'వస్తాం అమ్మా!' అని మళ్ళీ మళ్ళీ ఎవరికి వారు నమస్కారాలు చేసేసి బస్సుల్లో ఎక్కేశారు.

జయవాణి సగర్వంగా మళ్ళీలోపలకు వెళ్ళింది. డ్రాయింగ్ రూమ్‌లో వైట్ చేస్తున్న నిర్మాతలతో "సారీ! వెళ్ళిరానా! షూటింగ్ టైమయింది" అంది.

ఆరోజు షూటింగున్న నిర్మాత లేచి నిలబడ్డాడు బయలుదేరదాం అన్నట్టుగా. ప్రముఖ నిర్మాత రాజీవ్ లేచినిలబడి భక్తి శ్రద్ధలతో "ఏమీ అనుకొకపోతే ఒక్క నిమిషం...." అంటూ ప్రైవేట్ యింట ర్వ్యూకోరాడు. "సెక్రటరీతో మాట్లాడండి" జవాబిచ్చింది తియ్యతియ్యగానే అదిచాలు అని రాజీవ్ అనుకునేంతగా. "లేదు—ప్లీజ్ —యీఫ్ యు—డోన్ట్ మైండ్—వన్‌మినిట్ — అన్నాడు రాజీవ్. "ఓకే" అంటూ సెక్రటరీ రూములోకి దారి తీసింది జయవాణి. సెక్రటరీగది అంటే ముఖ్యమైన వాళ్ళతో మాట్లాడే సీక్రెట్ గది సినిమా నిఘంటువులో.

జయవాణితో బాటు రాజీవ్ గదిలో చేరగానే తలుపు మూశాడు సెక్రటరీ. రాజీవ్ సూట్‌కేస్ తెరిచి వంద కాగితాల కట్టలు కొన్ని టేబిల్‌మీద పెట్టి "ఇదిలక్ష" అన్నాడు వినయంగా. "వాట్‌యీజ్ దిస్?" అంది జయవాణి కించిత్తుతిరస్కారంగా కించిత్తుఆప్యాయతతో. "ఇదిబ్లాక్—మరో లక్ష వైట్ ఏలాగూయిస్తాను. నాచిత్రంలో మీరు ఒప్పుకోవాలి" అన్నాడు రాజీవ్ తప్పదన్నట్టుగా — ఒప్పుకుంటుందన్న విశ్వాసం తనకున్నట్టుగా—ఆమె అంత మంచిదన్న నమ్మకం తన కెంతో వున్నట్టుగా!

హీరోను గురించీ తక్కినకేస్టింగ్ గురించీ కథగురించీ వివరాలు చెప్పాడు. ఒప్పుకోమన్నట్టుగా చూపిచ్చాడు సెక్రటరీ. "కాల్ షీట్లు ట్రబుల్. తర్వాత నన్నునిందించి ప్రయోజనం లేదు. ఇలాటి మొగమాటాలవల్లే అనవసరంగా అన్‌పాపులర్ అయాను యీమధ్య"అంది జయవాణి సగర్వంగా.

రాజీవ్ జనవరిలో రెండు కాల్‌షీట్లూ ఫిబ్రవరిలోరెండూ మార్చిలో ఆరూయిస్తే చాలు, ఆతర్వాత ఆమెయిష్టం అన్నట్టు చెప్పాడు వివరాలు. "ఓకే" తర్వాత మాట్లాడదాం, షూటింగుకి లేటు ఔతోంది అన్నట్టుగా లేచి నిలబడింది జయవాణి. అంతలో మళ్ళీ ఏదో గుర్తొచ్చినట్టు "జనవరిలో రెండు కాల్‌షీట్లు అన్నారు. అవి ఏతేదీలు? జనవరి ఫుల్‌అయిపోయింది—నిజంచెబుతున్నాను"అంది. నిర్మాత రాజీవ్ తేదీలు చెప్పాడు.

"నో! నో! ఐహేవ్ టుగో ఫర్‌ఎవార్డ్సు ఫంక్షన్ ఆన్ దోజ్‌డేస్"అంది ఖచ్చితంగా. సరేఅన్నట్టుగానూ ఫిబ్రవరిలోనే యివ్వండి. అన్నట్టుగానూ తలూపాడు రాజీవ్....

ఇంపాలాకారు రూంమని పోతోంది ఏరోడ్రోమ్‌కి. ఎవార్డ్సు ఫంక్షన్సకుగాను మొత్తం పాతికమంది ఆర్టిస్టులకు సీట్లు రిజర్వు అయాయి ప్లేన్‌లో. జయవాణి యింపాలాకారు ఏరోడ్రమ్‌కి పోతుంటే అటునుంచి వచ్చేకార్లలో ఎవరో ఎవరెవరో 'విష్'చేస్తున్నారు ముందుముందుకి వంగి! జయవాణి కారు ఏరోడ్రమ్‌కి పోతున్నప్పుడు వెనకనించివచ్చే కొన్నికార్లు వోవర్‌టేక్‌చేసికూడా చెయ్యకుండానే విష్ చేసి "ఓవర్‌టేక్ చెయ్యకూడద"న్నట్టుగా వెనకబడి పోతున్నాయి.

జయవాణి ఆకార్లనీ చూసింది. యీ కార్లనీ చూసింది. ఏరోడ్రమ్‌కి చేరింది కారు, ఏరోడ్రమ్‌లోవున్న పెద్దపెద్ద ఉద్యోగులంతా జయవాణిని నఖశిఖపర్యంతం చూస్తున్నారు. కొంతమంది ఆమె వక్షోజాల కేసి చూశారు. కొంతమంది ఆమె పిరుదులకేసి చూశారు. మరో కొంతమంది ఆమె సన్నని నడుంకేసీ దళసరిపెదవులకేసీ చూశారు, నిర్మాతలందరూ (కొందరే కావచ్చు) సెండాఫ్ యిస్తుండగా కదిలి పోయింది విమానం ఆకాశంలోకి.

ఆంధ్రప్రభుత్వ ఎవార్డ్సుఫంక్షన్‌లోజయవాణిపేరు మారుమ్రోగిపోయింది. ముఖ్యమంత్రీ ప్రముఖ హీరోలూ ఆమెటేలంటు గురించి మాట్లాడారు. లాక్షలాది జనంలో ఉప్పొంగిపోయింది జయవాణి.

సభలు సమావేశాలు

ఆంధ్ర ఆర్థికమంత్రికి మద్రాసులో పిల్లలు!

మద్రాసు నుంచి వెలువడుతున్న ఫిలిం పత్రికల వారంతా ఒక 'ప్రెస్ క్లబ్'గా ఏర్పడి డిశంబరు 21న మద్రాసుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ. పి. రంగారెడ్డికి ఉపాహార విందిచ్చి ఫిలిం పరిశ్రమాభివృద్ధికి చెందినంతవరకూ కొన్ని సూచనలిస్తూ ఒక మెమోరాండం సమర్పించారు. సభకు విద్వాన్ విశ్వం అద్యక్షత వహించగా గోటేటి 'విషయ పరిచయాన్ని' వివరించారు, మెమోరాండం లోని "ప్రభుత్వం మద్రాసు ఫిలిం పత్రికల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతోంద"న్న అభియోగాన్నీ, "ప్రవాసాంధ్రులుగా పరిగణిస్తోంద"న్నఅభియోగాన్నీ శ్రీ రంగారెడ్డి ఖండిస్తూ "కన్నతండ్రికి నలుగురు పిల్లలు వుండవచ్చు—ఒకరిద్దరు అతి హుషారుగా తండ్రిరాగానే భుజాల మీదకు ఎగబాకుతారు. మరి ఒకరిద్దరికి ఆ అలవాటు లేక పోవచ్చు. అంతమాత్రం చేత ఆ బిడ్డలు తండ్రికి బిడ్డలు కాకుండపోతారా" అన్నారు ఛలోక్తిగా. తెలుగు దేశంలో తెలుగు ఫిలిం పరిశ్రమాభివృద్ధికి తగు సూచనలు యివ్వవలసిందిగా కోరుతూ "మద్రాసులో యిన్ని ఫిలిం పత్రికలు వున్నాయని నిజంగా నేను ఎరుగను. ఆశ్చర్యంగానూవుంది, ఆనందంగానూ వుంది" అన్నారు. మెమోరాండం యింగ్లీషులో శ్రీ జి. వి. రామారావు సమర్పిస్తే తెలుగులో పిక్చర్‌ఫీల్డ్ సంపాదకులు సమర్పించారు.

శ్రీ రంగారెడ్డికీ సభకూ కృతజ్ఞతలు పలుకుతూ కాగడాశర్మ "త్వరలోనే ప్రెస్ క్లబ్ తరపున కొన్నిసూచనలూ సలహాలూ పంపగల"మన్నారు. సుడిగుండాలు, సీతా రామరాజువంటి ప్రయోజనాత్మక చైతన్య రూపక చిత్రాల్ని అటు ప్రభుత్వమూ ఇటు ప్రజలూకూడా గాలికి వదిలేశారని విచారం ప్రకటిస్తూ, ప్రభుత్వమిచ్చే సబ్సిడీలవల్ల నిర్మాతలు ధనదాహంతో కళను ఖూనీచేసి రీళ్లు చుట్టేస్తున్నారన్నారు. ఉత్తమ చిత్రాల నిర్ణయాలు సమంజసంగా కనిపించడం లేదన్నారు. ఏడాదికి 80 చిత్రాలు వస్తున్నాయని గుడ్డిగా ఆనందపడడంకంటె, అదే ప్రగతి అనుకోవడం కంటె, అందులో ఎన్ని మంచి చిత్రాలు వస్తున్నాయన్నది ముఖ్యం అంటూ ప్రభుత్వం "మంచి చిత్రాల్ని ప్రోత్సహించడం కోసం అయిదు లక్షలిచ్చినా ఆనందిస్తాంగాని ప్రతి చెత్త చిత్రానికీ లక్ష యిచ్చెయ్యడం సబబు కాద న్నారు."శ్రీరంగారెడ్డి తనకు మద్రాసులో కూడా పిల్లలు (ఫిలిం పత్రికలవారు) వున్నారని గుర్తించి నందుకు అభినందనలు" అని కాగడాశర్మఅనగా పలువురితోబాటు ఆయన కూడా కమ్మగా నవ్వుకున్నారు.

స్పెషల్ న్యూస్

ఆరోజు రాత్రి హీరో భోజనానికి పిల్చాడు జయవాణిని. మర్నాడు ఆమెకు మద్రాసులో షూటింగ్ వుంది. కానిషూటింగ్ బ్రేక్ చేసి ఒక మంత్రి యిచ్చిన ఆతిధ్యం కోసం మర్నాడు అక్కడ వుండిపోక తప్పలేదు. మద్రాసులో ఆమెతో షూటిం గున్న ప్రొడ్యూసరుకు ఫోన్ చేసింది జయ వాణి ఆ రోజుకు రాలేనని!

* * *

నాగమ్మది అత్తిలి దగ్గర బల్లిపాడు. బల్లిపాడుకు పక్కనున్న ఒక చిన్నగూడెం అనవచ్చు సరిగ్గా చెప్పాలంటే. సుందర మూర్తిది కూడా ఆ గూడెమే. సుందర మూర్తి మద్రాసులో స్థిరపడిపోయాడు చాలా కాలంనుంచి. ఏం చేస్తున్నాడన్నది గూడెం వాళ్ళకి తెలియకపోయినా మద్రాసు నుంచి వచ్చినప్పుడల్లా పైలా పచ్చీసుగా కనిపిస్తూ జల్సాగా ఖర్చుచేసి అందర్నీ ఆకర్షించి వెళ్ళిపోయేవాడు. ఆడవాళ్ళని 'అదోలా' చూసేవాడు. ఒకప్పుడు గూడెం నుంచి ఓ పడుచుపిల్ల అదృశ్యమైపోయి కొన్నాళ్ళకు మద్రాసులో బయట పడింది. ఆపుణ్యం సుందరమూర్తే కట్టుకున్నాడని తెలిసినా ఆ తర్వాత కొన్నేళ్ళకు ఆడిదం తంతో తనకేమీ సంబంధం లేదని చెప్పు కున్నాడు. నాగమ్మ కొత్త వయస్సులోకి అడుగుపెట్టి పిటపిటలాడుతోంది. రంగు నలుపు. ముఖం కూడా చెప్పుకోదగ్గది కాదు. తొలి వయస్సులో వుండడంవల్లా, ఒళ్ళు మగాళ్ళను పూరించేంత ధృడంగా బలంగా ఎదగడంవల్లా లేని అందాలేవో కనిపిస్తాయి ఆమెలో. ఆ గూడెంలో చాలా మందికంటె ఆమె స్పష్టంగా చక్కగా మాట్లాడుతుంది. గొంతు కమ్మగా వుంటుంది.నిజానికి అఆలు కూడా చదువుకో లేదు. పిటపిటలాడే ఒంపుసొంపుల మీద పరికిణీ ఓణీ వేసుకుని కిలకిలా నవ్వుతూ చక్కగా మాట్లాడుతుంటే ఆమె చదువుకో లేదని అనిపించదు ఎవరికీ. సుందరమూర్తి చూపు నాగమ్మ మీద పడింది. మద్రాసు నుంచి వచ్చే సుందరమూర్తి అంటే నాగమ్మకి ఎందుకో గౌరవం ఏర్పడింది. అందునా ఆమెకు సినిమాలుచూడ్డం అంటే పిచ్చి. సుందరమూర్తి "సినిమాల్లోనే" పని చేస్తున్నాట్ట. ఇంకేం కావాలి - ఒకరోజున సుముహూర్తమో దుర్ముహూర్తమో గాని యిద్దరూ కలుసుకున్నారు గూడేనికి అర మైలు దూరంలోవున్న మామిడితోపుదగ్గర. ఇంత అందగత్తెవు నువ్విలా యీ గూడెంలోపుట్టి పెరిగి చచ్చిపోవడం నాకేమీ నచ్చలేదన్నాడు సుందరమూర్తి. నీలాటి అందగత్తెలు దొరక్క హీరోయిన్లు లేక సినిమా వాళ్లు చచ్చిపోతున్నారన్నాడు. అసలు తను ఒక కంపెనీలో ఓ ముఖ్య పాత్రకు కొత్తపిల్ల సెలక్షను కోసమే



పెద్దింటిపిల్ల ఒంటరిగా పొలాల్లోనూ పుంతల్లోనూ కనిపించిందంటే అందుకుతగ్గ కారణం తప్పకుండా వుంటుంది. మనసు వద్దంటున్నా వయసు తొందర చేస్తుంది. పెద్దవాళ్ళ అనుమతివుంటే పెళ్ళిచేసుకోవడం, అది లేకపోతే పట్నానికిపోయి రెండు సంతకాలు పారేసి కాపురం పెట్టెయ్యడం జరిగిపోతాయి. జయప్రద ఏ కుర్రాడి కోసం యిలా ఒంటరిగా వచ్చిందో "ఈనాటిబంధమేనాటిదో"లో తెలుస్తుంది మనకు!

ఆంధ్రదేశం తిరుగుతూ స్వస్థలం గనుక చూసిపోదామని గూడేనికి వచ్చానన్నాడు. నాగమ్మ సాధారణంగా తన ఒంపు సొంపుల్నిచూసుకుని తనే మురిసిపోతుంది. గొప్పగా బ్రతకాలనీ గొప్పగా సినిమా తారలా జీవించాలనీ అంతర్గతంగాఆమెకు ఓ కోరిక వుంది.సుందరమూర్తి మాటలు నాగమ్మను ఆవేశించాయి. ఏంచెయ్యాలి అన్నట్టు అడిగింది. ఓ మూల అమ్మా నాన్నా పెళ్ళి చేద్దామనుకుంటున్నారన్న సంగతి కూడా చెప్పింది. మద్రాసుకువెళ్ళి సినిమాల్లో చేరతానని చెబితే నాన్న చంపేస్తాడు అంది. సుందరమూర్తినవ్వాడు. పిచ్చిదానా, తారలయిన వాళ్ళందరూఅమ్మానాన్నలతో చెప్పే వెళ్ళారా మద్రాసుకు అన్నాడు, పైకొచ్చిన తర్వాత అమ్మలూ నాన్నలూ అందరూ వాళ్ళే చేరతారు చుట్టూ అని భరోసా యిచ్చాడు. కాని తను అమ్మనీ నాన్ననీ వదిలి పారిపోలేదు. తనకాధైర్యం లేదు, ఆ విషయం చెప్పింది. కొన్నాళ్ళ పాటు వదలక తప్పదు పైకి రాదలిస్తే అన్నాడు సుందరమూర్తి, రకరకాలుగా ధైర్యం చెప్పాడు. చెబుతూ చెబుతూ ఒంటి మీద చెయ్యేసి ఒళ్లోకి లాక్కున్నాడు. అదోలా అయిపోయింది ఆమె ఒళ్ళంతా. ఏం చేస్తున్నాడో తనకే తెలియదు. తనకి ఒళ్ళుంది గాని, ఆ ఒంటికి యింత సుఖం వుంటుందన్నది యిప్పటిదాకా తనకి తెలియదు. గడ్డివాము చాటుకు తీసుకు పోయాడు సుందరమూర్తి. "ఏమైనా జౌతుందా?" అని భయపడింది ఆ తర్వాత నాగమ్మ. "పిచ్చిపిల్లా! నాతో మద్రాసు వచ్చేస్తున్నప్పుడు యింక ఏమైతే ఏమిటి?" అన్నాడు.

మర్నాడు సుందరమూర్తితో బాటు నాగమ్మకూడా కనిపించలేదు గూడెంలో.

మద్రాసులో ఓలాడ్జిలో దిగారు సుందరమూర్తీ నాగమ్మా. ఇంత పెద్ద వూరొకటి వుంటుందని తను ఏనాడూ అనుకోలేదు నాగమ్మ. అలాటి మెత్తడి పరుపులుకూడా తనుఎప్పుడూ చూడలేదు. తిండికి లోటు చెయ్యలేదు సుందరమూర్తి. చికిన్ 65 తింటూ "ఎంతబాగుంది—వెధవ గూడెం!" అంది నాగమ్మ గూడేన్ని తల్చుకుంటూ.

బస్సుల్లో వూరంతా తిప్పిచూపించాడు నాగమ్మకి సుందరమూర్తి. ఎన్. టి. రామారావుయిల్లూ, గుమ్మడి యిల్లూ, మంజులయిల్లూ వాణిశ్రీయిల్లూ రాజుబాబు యిల్లూ జయసుధ. జయప్రద. జయ చిత్రల యిళ్ళు చూపించాడు. ఓ స్టూడియోకి తీసుకెళ్ళి షూటింగుకూడా చూపించాడు. ఓనటుడికి నమస్కారంచేస్తూ నాగమ్మను పరిచయంచేశాడు. ఆనటుడు ప్రతి నమస్కారంచేసి నాగమ్మ ఒంపుసొంపుల్లోకి పదే పదే చూశాడు. నాగమ్మకు గుండె దడదడా కొట్టుకుంది. తను నిజంగా అందగత్తెనన్న భరోసా ఏర్పడింది.

రాత్రి పక్కలో పడుకుని జాగ్రత్తగా నచ్చజెప్పాడు సుందరమూర్తి. మేకప్ మాన్ అందంగా తీర్చి దిద్దవలసినవాడు గనుక అతడికి కష్టంకలిగించకూడదన్నాడు. అలాగే కెమెరామేన్ గురించీ డైరెక్టర్ల గురించీ నిర్మాతలగురించీ కూడా ఎక్స్ప్లెయిన్ చేశాడు. వీళ్ళందరి దగ్గరాకూడా యిలాగే పడుకోవాలా? అంది అమాయకంగా నాగమ్మ. "పెద్దవాళ్ళయిన వాళ్ళందరూ ఎలా అంతపెద్దవాళ్ళయారనుకున్నావ్ మరి?" అన్నాడు సుందరమూర్తి. తన కొద్దాబ్రతుకు అంది ఖచ్చితంగా నాగమ్మ. అయితే తీసుకొచ్చాను గనుక పుస్తి కట్టేస్తాను పడుండు అని బెదిరించాడు సుందరమూర్తి. బాగా ఆలోచించుకున్న తర్వాత "నేను పైకి రావాలి. తారను కావాలి, అదే ముఖ్యం" అంది. మర్నాడు రాత్రి ఎవణ్ణో పట్టుకొచ్చాడు సుందరమూర్తి ఓ పెద్ద డైరెక్టరంటూ. ఆ మర్నాడు మరొకడ్ని తెచ్చాడు. వచ్చిన వాళ్ళదగ్గర సుందరమూర్తి డబ్బు తీసుకుంటున్నసంగతీ, వాళ్ళు డైరెక్టర్లూ ప్రొడ్యూసర్లూ కాదన్న సంగతీ కొన్నాళ్ళకుగాని నాగమ్మకు తెలియలేదు. తెలిసిన తర్వాత సుందరమూర్తి తప్పుకోవడం, ఆ స్థానంలోకి రాజారావు చేరడం సహజంగా జరిగిపోయాయి. రాజారావు నాగమ్మకి జయవాణి అని పేరుమార్చాడు. పత్రికల్లో బొమ్మలు వేయించాడు. రాత్రిళ్ళు నిర్మాతల ఆఫీసుల్లో దింపేవాడు. డబ్బూ సుఖం అన్నీ పుష్కలంగానే వున్నాయి. మధ్య మధ్య డాక్టర్లకు ఫీజులు కూడా జాస్తీగానే యివ్వవలసి వస్తోంది.

నాలుగైదుసార్లు పోలీసులు పట్టుకుపోయారుకూడా. మొదటిసారి భయపడింది. నాలుగోసారిఅయిదొందలో వెయ్యో కూడా తీసుకుపోయింది ధైర్యంగా కోర్టుకి!

రోజులు గడిచిపోతున్నాయి. ఏళ్ళు గడిచిపోతున్నాయి. వ్యభిచారి అనిపించుకుందే తప్ప తార కాగల నమ్మకం క్రమంగా సన్నగిల్లిపోయింది. చివరికి ఆ ఆలోచనకూడా మరిచిపోయింది.

ఓ రోజున ఓ సుబ్బారావు మంచివాడు గనుక వాడుకున్న విశ్వాసాన్ని చంపుకోలేక ఓ వేషం యిచ్చాడు తన చిత్రంలో యీ వేషంతో నువ్వు పైకొచ్చేస్తావ్ జయవాణీ అన్నాడు సుబ్బారావు.

ఆ చిత్రం విడుదయింది. కాని దురదృష్టం-అట్టర్ఫ్లాఫ్! మరోనిర్మాత ధైర్యం చేసి మరోవేషం యిచ్చాడు ధైర్యం

(తరువాయి 14 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

ఎస్. ఆర్. అవధాని-రాజమండ్రి

తూర్పుపడమర ప్రకటన చూశారా? ఆ ప్రక్క దాసరి మేఘాన్నీ యీప్రక్క బాలచందర్ మేఘాన్నీ యింటూలు పెట్టి కొట్టిపారేసి మధ్యలో పెద్ద మేఘంవేసి అందులో "ఆఫీస్ బోయ్ గోపాల్" అని వేశాడు నిర్మాత రాఘవ? ఏమిటి గమత్తు?

డైరెక్టరే గొప్పవాడు కాడు చిత్రానికి, పనిచేసిన ఆఫీసుబోయ్ కూడా అంతటి వాడే అని చెప్పడానికై వుంటుంది. తను పైనున్నంతవరకూ అహంతో పదిమందిని కొట్టిద్దామనుకున్నవాణ్ణి ఒక రోజున ఎవడోకొడతాడు యిలాగే. పేదవాడి కొడుకుని రాజుగారి కొడుకు కొడితే రాజుగారి కొడుకుని దేవుడు కొడతాట్ట! కాగడాలో తన గురించి వచ్చిన విమర్శల్నే భరించలేకపోయిన దాసరి యింతఅవమానాన్ని భరించ గలిగాడీరోజున! అదే గమ్మత్తు'!

సంజీవ్‌కుమార్ హేమమాలినీ ఆమధ్య గాఢంగా ప్రేమించేసుకున్నారు. పెళ్ళిదాకా వచ్చి పెడదారి పట్టింది కథ. ఇప్పుడు సంజీవ్‌కుమార్ మరో తారను పెళ్ళాడ బోతున్నాడట. ఒకసారి అంత గాఢంగా ప్రేమించిన దాన్ని మరచిపోగలగడం అంత సులభమా?

మొదటిదాన్ని గురించి ఆలోచిస్తూ కూర్చుంటే పిచ్చెక్కిపోయి దేవదాసు అయిపోతాడు ఎవడైనా సరే! ఆ ఘాటుఘాటు ప్రేమంతా మరోమంచి చోటు చూసుకుని ఓసుముహూర్తాన రాల్చి పారేస్తే మొదటిపిల్ల మళ్ళీ మగాడి ముందుకురాదు. ఈ ధర్మ సూక్ష్మం తెలియకనే చస్తారు చాలా మంది దేవదాసులు. అంతంత ఎత్తు లున్న సువిశాలసుందరి చంద్ర ముఖికి రెండు రౌండ్లు పోసి తనో నాలుగు రౌండ్లు కొట్టేసి రామరామ కృష్ణ కృష్ణ అనేసి వుంటే ఆకథ అతగాడి చావుదాకా వచ్చేదికాదు. పాపం పార్వతి కూడా హాయిగా కాపురం చేసేసుకునేది. సంజీవ్ కుమార్‌కి మన బుర్రలో సగం బుర్ర వుందన్నది ఒప్పుకుంటాను!

రాజా' చూశారా? రావుగోపాలరావు అపర్ణ నోటిదగ్గర చుట్ట పెడితే అది కాలు తుంది. అంత వేడివుంటుందా ఆడదానిలో?

అది వేడికాదు- మంట! ఒకచోట నేనూ అలాగే పెట్టాను—చుట్ట కాదను కోండి—అంతే మంట—మంట— భరించలేక పోయాను! ఏదైనా సాధ్యం కొంద రాడవాళ్ళ దగ్గర!

హంతకుడి ఆచూకీ చెప్పినవాడికి 2 లక్షలు యిస్తామంటాడు రావుగోపాలరావు 'రాజా' లో. 'రాజా' తనే హంతకుణ్ణని దొరికి పోతాడు. కోర్టు ఉరిశిక్ష కూడా విధించే ..ది. ఆ తర్వాత ఆడబ్బు ఏమైనట్టు? రాజా కుటుంబానికికూడా యివ్వలేదే?



ఏ ఒంటికి ఏదినప్పుతుందో ఆ డ్రెస్ వేసి ఆనందిస్తూ వుంటాడు ఆడపిల్లకి మగవాడు. ఈమధ్య ఓనిర్మాత ఓ కొత్తపిల్లకి వేషం యిచ్చినా యివ్వకపోయినా బలం కులికే తొడలమీదకు ఓపల్చని సిల్కుపరికిణీ, దానిమీదకు సగంసగం జారుతూ పైభాగా లన్నీ ప్రస్ఫుటంగా కనిపించే చంకజాకెట్టూ కుట్టించి నాలుగు రోజులు ఆనందించి చిట్ట చివరికి ఓదర్శకుడికి అప్పగించేశాడు. దర్శకుడికి ఆ డ్రెస్ నచ్చలేదు. చీరకట్టించి దాని ఖర్మకు దాన్ని ఒదిలేశాడు పరిశ్రమమీదికి. శరవణ భవవారి 'బంధాలు-బంధుత్వాలు'లో శివాజీగణేశన్ జయలలితను 'మిస్‌మెడ్రాస్'గా చూసుకుని ఆనందిస్తున్నాడు!

ఆడబ్బు ఏలాయరు దగ్గర డిపాజిట్ చెయ్యబడిందో ఆ లాయరు నిజానికి లాయరుకాదు. రమాప్రభ మొగుడు శరత్‌బాబు. దొరికిందే దక్కుడనుకుని వేషం తీసేసి చెక్కేసి వుంటాడు అళ్వారుపేట! సినిమాల్లో డిపాజిట్లు గౌండర్ చెట్టియార్లతో తారల ప్రేమల్లాంటివి! తెల్లవారేప్పటికి మిగలవు!!

'రాజా' ఎలావుంది? ఏం నచ్చింది మీకు?

వెనక్కి విరుచుకుంటుండగా ముందుకు పొడుచుకొచ్చే జయసుధ పెద్ద పెద్ద గుబ్బలూ, హాఫ్‌స్కర్టులో ఎలకలి బోనులో 'ఎర'లా వూరించిన అపర్ణ ఊరువులూ! తక్కిన పిక్చరంతా పరమ ట్రాష్!!

'రాజా'లో జయసుధ డాన్సులన్నీ ఏదో వెరైటీగా లేవూ?

అమ్మవారి జాతరలో మందుకొట్టి మత్తెక్కి తూలే 'గరగల' వాళ్ళని గుర్తుకు తెచ్చింది. ఏం పట్టింది పాప మీపిల్లకి అన్నంత భయంకూడా వేసింది!!

కూతుర్ని ప్రేమించినవాడు హంతకుడని ఋజూ కాగా అతడికి మరణశిక్ష విధి స్తాడు 'రాజా'లో జడ్జీగా జగ్గయ్య. ఆఖైదీ తప్పించుకుపోగా అతనితోపాటే కథాం తంవరకూ ఊరేగిన కూతుర్ని గురించి 'ఏమయిందని' పట్టించుకోడు తండ్రి! ఇది సాధ్యమా?

శ్రీ జగ్గయ్యను ఇన్ని కాల్‌షీట్లు' కావాలని అడిగుంటాడు నిర్మాత. ఆ పనిచేసేసి ఆయన వెళ్ళిపోయుం టాడు. అదంతా సినిమాఅనీ ఆపిల్ల తన నిజంకూతురు కాదనీ ఆయనకు మాత్రం తెలియదా! పసుకొరాలూ మురిపాలూ తీర్చుకుందుకు తన కూతుళ్ళు లేరూ తన యింట్లో!!

పెద్ద పెద్ద జడ్జీలూ చిన్నచిన్న జడ్జీలూ కూడా యీ ఎమర్జన్సీలో లంచగొండులుగా పట్టుబడిపోతుంటే తనేమో మహా నిష్టా గరిష్టుడైన న్యాయవాదిగా బ్రతుకుతానంటా డేమిటండి 'రాజా'లో జడ్జీగా జగ్గయ్య?

ప్రొడ్యూసరు యిస్తానన్నదిస్తే అదే పదివేలు! లంచాలెక్కడ కిడతాయి యింక యీ సినిమా వేషాల్లో! కనుక ఆ మాత్రం నీతి తప్పకుండా వుం టుంది!!

'రాజా' లో జయసుధను చూస్తే ఏమని పించింది మీకు?

విగ్రహంలో సగం (పైభాగం) ఆకా శంగానూ తక్కినసగమూ భూగోళం గానూ కనిపించింది. అంత చిన్నవాడు శోభన్‌బాబు ఎంత అదృష్టవంతుడు అన్న యీర్ష్యకూడా కలిగింది ప్రణ యాంభోధములీల పెల్లుబికి వెల్లువగా ప్రవహించిన ఆఎత్తుపల్లాల సెక్సు తీవ్రతచూస్తే! అందుకోసం చూడచ్చు ఆసినిమా!!

జయమాలిని డాన్సు ఎలావుంది రాజాలో?

మంచికి మరోపేరు చిత్రాన్ని ఆంధ్రాకు పది లక్షలకు కొనుక్కుని సుమారు రెండు లక్షలు అడ్వాన్సు యిచ్చి చిత్రం చూశాక రెండూ పోతే పోయిం దని ఒదులుకు పోయాట్ట ఓ బుద్ధి మంతుడు! ఏడుడ్‌లాండ్స్ హొటల్లోనో దిగి ఓబ్రోకరు చెబితే యింతకని మాట్లాడుకుని తీరా ఆ పిల్లను తెచ్చిన తర్వాత మరోపది చేతిలో పెట్టి దండంపెట్టి పొమ్మన్నాను ఓరోజున! లోపలకు వచ్చీరావడంతోనే తలుపులు వేసేసి అన్నీ తీసేసింది ఒంటిమీదివి! అమ్మశక్తిలా మీదపడబోయింది 'ఇది' అన్నది వుండవలసింది ఏదీ ఎక్కడా లేకపోయినా! ఆఘట్టం గుర్తుకొచ్చింది జయమాలిని విలయ నృత్యంచూస్తే!!

కె. ఎస్. రావు- రాజోలు

పెళ్ళిచేసుకోవడం మొగుడు పెట్టే తిండీ బట్టా కోసమే అయితే ఆతిండీ బట్టా అంతవరకూ తండ్రి పెడుతూనే వున్నా డుగా—కనుక వేరే పెళ్ళెందుకు? అంది శ్రీమతి కె. రామలక్ష్మి ఒకవ్యాఖ్యానంలో ఆంధ్రపత్రికలో? మీ వ్యాఖ్య?

తండ్రి అన్నవాడు తిండీ బట్టా పెడ తాడేగానీ మరేదీ పెట్టలేడుగా! తండ్రి పెట్టేది ఒకటైతే మొగుడు పెట్టేది మరొకటుంటుంది ముఖ్యమైనది. ఆ ముఖ్యమైనది మొగుడే పెట్టాలా మరొకడు పెట్టలేడా అని ఎవరైనా మళ్ళీ అడిగితే వాళ్ళకొక నమస్కా రం అంతరంగికంగా!!

ఒక పురుషుడు యిద్దరు స్త్రీలను ప్రేమించ వచ్చునా అన్న ప్రశ్నకు రామలక్ష్మి యిద్దరేంఖర్మ కింగ్ సాల్‌మన్‌కి రెండు వందలమంది వున్నారు అని జవాబిచ్చింది. ఈ జవాబుకు ఆ ప్రశ్న అడిగిన ఆవిడకు

ఎడిటర్స్ మెయిల్

కోపంవచ్చి 'ఆడవాళ్ళను యిలా చులకన చెయ్యవచ్చునా?' అని గింజుకుందట! మీ కామెంట్?

ఆడవాళ్ళ పవిత్రతను గురించీ ప్రాశస్త్యంగురించీ లెక్చర్లు దంచే మహిళామణుల్ని నమ్మనునేను. ఆంధ్ర దేశానికి హీరోలువచ్చినప్పుడల్లా ఎక్కువగా క్రిక్కిరిసి కళ్ళప్పగించి .చూసేదీ, హీరోను పర్సనల్‌గా ప్రత్యేకంగా ఏకాంతంగా కలుసుకుని కులక గలిగితే చాలుఅనీ, గుద్దులుమిటకరిస్తూ నోరు చప్పరిస్తూ 'సభ అయిపోయింది యిక పద' అనిమొగుడు జబ్బమీద ఛెళ్ళున కొడితే భౌతిక ప్రపంచంలోపడే బాపతు మహిళామణులెందరోవున్నారు! కోపం దేనికి తానుమంచిదైతే కావచ్చుగాని!!

హీరోయిన్ ప్రభ మంచినటి. కాని నాకెందుకో నచ్చదు? మీకు?

నచ్చదని నాకు చెప్పడం కష్టం—అస్తమానూ ఎక్కడో ఒకచోట కలుస్తూ వుండాలిగా ఒకచోట వున్న తర్వాత. తను చాలా గొప్పదాన్ని ఎదటి వాళ్ళు ఒట్టి వాజమ్మలు అనే భావం పలికే ముఖంలో అందం అంతంతగా సన్నగిల్లి పోతూవుంటుంది. సౌజన్యమూ వినయమూ విజ్ఞానమూ ఆడదానికి లేని అందాల్ని తెస్తాయి!!

తిరిగి ఎన్నికలు వస్తాయంటారా?

మనం కోరితే! మనం కోరంగా!! అంత ఖర్మెందు కొస్తుంది మనకు! మనకోరిక మేరకు ఎన్నికలు అనవసరం అని రేపువాళ్ళే ప్రకటిస్తారు. అసలు మనకెందుకుట ఎన్నికలు?

గోవధ నిషేధించింది ప్రభుత్వం.కామెంట్?

పాలిచ్చి పోషించిన దాన్నిచంపి దాని మాంసం తినే జాతా మనది? మీరే చెప్పండి! అయినా నిన్నటిదాకా జరిగింది. పాపాత్ములం! పరమనీచులం!!

కొన్ని పత్రికలు సాయిబాబాను పొగిడేస్తున్నాయి. మరికొన్ని 'ఫ్రాడ్' అంటున్నాయి. ఇది మంచి సంచలనం యిప్పుడు. మీరు ఏదీ రాయడం లేదు. ఎందుచేత?

అందరూ రాసేదే మనమూ రాస్తే అందరూ చేసేదే మనమూ చేస్తే మనకి విలువ ఎక్కడిది! సాయిబాబా మీద నాది ఒకటే అభిప్రాయం. ఒక రోజున అంజలీదేవి యింటికి వచ్చారు. బ్రహ్మాండమైన స్వాగతం అవీ యివీ జరిగాయి. నేను అక్కడే వున్నాను గనుక అందరితో బాటుగా నన్నాయన చూస్తున్న పరిధిలో నిలబడి నమస్కారం చేసాను. ప్రతి నమస్కారం లేదు సరిగదా వీడెవడు పానకంలో



తుఫాన్ తగ్గినతర్వాత ఏర్పడే ప్రశాంతతలాటి ఘట్టమిది. అంత సుకుమారంగా సాఫీగా పడుకున్న ఏ ఆడదాన్ని గురించైనా సంతృప్తి బాగా లభించిందని చెప్పవచ్చు. సంతృప్తి సరిగా లభించని ఆడది అంత నీరసంగా పడుకోవలసిన పని వుండదు.
'జన్మజన్మల బంధం'లో కృష్ణ వాణిశ్రీ !

పుడక అన్నట్టుగా సేరుగా నడిచివెళ్ళి పోయాడు లోపల్లోపలికి! ఆరోజు నుంచీ నాకు దురభిప్రాయంలేదు గాని సదభిప్రాయం పోయింది!నమస్కరిస్తే ప్రతినమస్కారం చెయ్యని వారిలోనూ దీవించని వారిలోనూ దైవత్వాన్నికాదు గదా మానవత్వాన్నికూడా ఒప్పుకోను నేను! అంజలీదేవి పూర్వజన్మ పుణ్యాలు ఎన్నోచేసింది గనుక ఆయన ఆయిల్లు తరింప జేశారు. నాపాప ఖర్మలేవో వుండివుంటాయి గనుక ఆశీర్వాదానికి కూడా నోచుకోలేదు. ఇలాగే సరిపెట్టుకున్నాను నాకునేను! ఇది నాఅనుభవం!!

యం. కె. మూర్తి- రాజమండ్రి

హైదరాబాదునుంచి వచ్చే పత్రికలనిండా (సినిమా పత్రికలు) ప్రభుత్వప్రకటనలు వుంటాయి. మద్రాసునుంచి వచ్చే ప్రముఖ సినిమా పత్రికల్లో కూడా అవి వుండవు. దీనికి కారణం!

తెలుగు దేశంలో తెలుగు పరిశ్రమనూ తెలుగుదేశం నుంచి వచ్చే తెలుగు పత్రికల్నిమాత్రంపోషించి ప్రోత్సహించడంప్రభుత్వధ్యేయంకావచ్చు.మద్రాసు నుంచి వచ్చే తెలుగు సినిమా పత్రికలు (ఎంతసర్క్యులేషన్ వున్నా) తమిళనాడు నుంచి వచ్చేవేగదా! ఈ తెలుగు తనాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాం మద్రాసు పత్రికల వాళ్ళం! రోజూ నా చుట్టూ తిరిగే వాళ్ళే నా వాళ్ళు అని నేను అనుకుంటూ వుంటాను అప్పుడప్పుడు!ప్రభుత్వం అనుకుంటే ముప్పేమి వచ్చింది గనుక!

నన్నో క్రిష్టియన్ పిల్ల ప్రేమించింది. పద్ధెనిమిదేళ్ళు వుంటాయి. 'రాజా'లో రంగుచీరలో వీరవిహారం చేసిన జయసుధలా కులుకుతుంది పొడుగూ వెడల్పూ. నేనూ ప్రేమించాను. కాని పెళ్ళికి పెద్దవాళ్ళు అభ్యంతరం చెబుతున్నారు. యీ పెళ్ళి జరిగితే మానాన్న విషం తింటానంటున్నాడు. మీ సలహా?

గౌతమ్ ప్రొడ్యూసరు (వనజ-గిరిజ) ఎండ్రిన్ తిని చచ్చిపోయాడు యీ మధ్య. ఆ బాధ భరించలేక ఆయన భార్య నూతిలో దూకి అస్తమించింది. కాగా ఎండ్రిన్ అన్నది గౌతమ్ నిర్మాతకు చెందిన చిత్తూరులో బాగా దొరుకుతుంది. అది కొస్త సంపాదించి 'నాపెళ్ళి జరిపిస్తావా లేకపోతేయిదితిని సరాసరి పైకంతానికి పోతావా' అని అడగండి అరచేతిలో ఎదురుగా పెట్టి! చేస్తే చేస్తాడు-లేదాపోతాడు. జయసుధలాటి పొంగులున్న ఆపిల్లను మాత్రం ఒదులుకోకండి. లేకపోతే పదిజన్మలదాకా మీకు పెళ్ళికాదు. యీ దేశంలో ఎత్తులూ పల్లాలేకాదు నీతి సౌశీల్యమూ కూడా నిలుపుకుంటున్నది ఆజాతే!!

సి. హెచ్. భూషణం-తాటిపాక

మీరాతలు చూస్తుంటే మీకు సద్గుణం అన్నది ఒక్కటికూడా వున్నట్టు కనిపించడంలేదు. మీ జవాబు?

మన దేవుళ్ళని చూసి కొంత చెడిపోయాను నేను.(క్షమించాలి) భీష్ముణ్ణీ ద్రోణుణ్ణీ కర్ణుణ్ణీ అందర్నీ అక్రమంగానే చంపించాడు కృష్ణభగవానుడు మన కర్థంకాని 'గీత' అన్నదేదో చెప్పేసి! ఎనమండుగురు పెళ్ళాలు చాలక రాధమొగుణ్ణి వాడిరాతకి వాణ్ణి ఒదిలేసి తను పట్టుకు చక్కాపోయాడు వావీ వరుసాకూడా లేకుండా! వీళ్ళందరూకూడా చాలక హైదరాబాద్ నవాబులా మరో పదహారువేల గోపికాస్త్రీలు!! ఈయనాదేవుడే మనకి! ఒకే పెళ్ళాం, ఒకే బాణం. అన్న రాముడూ దేవుడే! చూసి చూసి విసిగివేసారి దేవుడెక్కడున్నాడో కనబడక ఏమీ తోచక చిట్టచివరికి కృష్ణుణ్ణి, గీతనూ అనుసరించేశాను నేను! తప్పైతే క్షమించాలి! ప్రశ్నలేస్తే అతగాణ్ణి వెయ్యండి నిలేసి—అసలంటూ దొరికితే! పోతే సద్గుణమంటారా- ఒకే ఒక్కటుంది నావగ్గర! "ఏది" దొరికినా బకెట్లో పిచికారీనింపి బయటకులాగి ఒదిలేస్తుంటే ఏసౌండ్స్ వస్తాయో అవన్నీ నాసొంతం!!

శర్మగారూ! మీరు బ్రహ్మచారో సంసారో నాకుతెలియదుగాని సంసారి అయితే మాత్రం ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నారా లేదా?

మా ఆవిడ చేయించుకుంది. నాకొద్దంటున్నారు యింక సినిమాలకు స్వస్తి చెప్పి ఎవణ్ణో ఒకణ్ణి కట్టుకోవాలనుకుంటున్న కొందరాడవాళ్ళు.! కనుక కొంతకాలం పట్టచ్చు యీపరోపకార పరిశ్రమలో నా ఆపరేషన్ అ[illegible] తుది నిర్ణయం గురించి!!

మీ జవాబులు పూర్వంలా లేవు. ఉప్పూకారం మానేసి చుక్కాచపాతీ తింటున్నారా?

ఏదితిన్నా తిండికాదు మనిషికి కావలసింది. ఒక హుషారు. ఒక ఆనందం. తుఫాన్ సమయంలో విరుచుకుపడే సముద్రతరంగాల్లా ఎల్లలు తెలియక విరుచుకు పడాలి మగాడు.నాజవాబుల్లో మీకు ఆ "ఉప్పూ కారం" కనబడ్డంలేదంటే యీ ఎమర్జన్సీలో నన్ను ఎక్కడికో తోసేసి కక్ష తీర్చుకోదల్చుకున్నారు మీరు అనిపిస్తోంది! సారీ! నేనుపోను! దొరకను!!

(తరువాయి 11 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

చిత్రం విడుదల రోజున నిర్మాత ఎలా ఫీలవుతాడు?

వేషమిస్తానని ఒకరాత్రి గడిపేసి పోయిననిర్మాత మర్నాడుఅవేషంతనకే యిస్తాడా లేక యింకొక్కత్తెకిచ్చేస్తాడా అన్న ఆవేదనలో పడిపోయిన కొత్త పిల్లలాగే!!

జయసుధకు చేపలకూర యిష్టమట. మరి మీకు?

చేపలేతినచ్చు! దేవుడుంపలేతినచ్చు! నా కిష్టమైనవి పదునైన పల్చని నాలుకలు మాత్రమే!

అన్నపూర్ణావారి రజతోత్సవ చిత్రంలో అక్కినేని లేరు. ఆశ్చర్యంగాలేదూ?

ఆశ్చర్యం ఎందుకు? అది యిప్పుడు బడ్జెట్ పిక్చరు: నాగేశ్వర్రావుని భరించ గల ఓపిక యీ చిత్రానికి సంబంధించినంతవరకూ ఆసంస్థకులేదు! ఓరోజున మా మంజుల అంది ముక్కాలిపీటమీద కూర్చుని కాళ్ళు అటూయిటూయిడిస్తూ "యీరోజు వద్దు"ని! ఆశ్చర్యపోయాను: తీరాచూస్తే పిర్రమీద పెద్ద పుండు వేసింది! యీ సుఖంకంటె ఆ బాధ పెద్దదేకదామరి!! ఏండేస్తాం!!

పాపం-రాజశ్రీ ఎలావుంది?

జెమినీగణేశన్ ఆధ్వర్యానఅమెరికావెళ్ళి వచ్చింది. ఆమెకు సినిమాలు కావాలి. కాని వాళ్ళమ్మకి (అదే-అక్కకి)అక్కర్లేదు. ఏతారకూ లేనంత ఆస్తి సంపాదించింది. ఏ తారా చెప్పనంత దరిద్రం చెబుతుంది వాళ్ళమ్మ! (కాకపోతే వాళ్ళక్క!) నిజంగా మజిపూసలా వెలగ వలసిన ప్రఖ్యాతతార రాలి పోయింది. ఎవరూ ఏమిచెయ్యలేరు: మనం చెప్పేమాటలిప్పుడు రాజశ్రీకి కూడా అర్థంకావు. ఆమె గొప్ప పొజిషన్‌లోవుంది!!

విజయ లలిత ఏమైనట్టు?

రౌడీరాణి పాత్రలతో అసలు పెలంటు హారతికర్పూరంలా హరించుకుపోయి తెలుగు తెరకు కరువైపోయింది. రౌడీ రాణి తర్వాత నాయింట్లో ఓ ఫంక్షన్ జరిగితే నేనుపిలిస్తే ఆమెరాకపోగా భానుమతి, అంజలీ, విజయనిర్మలా. కృష్ణా, శోభన్‌బాబు, దుక్కిపాటీ, రాజసులోచన, జయంతి, రాజశ్రీ, పుల్లయ్యగారూ, జగ్గయ్యగారూ, శాంత కుమారీ వగైరా అందరూ వచ్చారని చెబితే "వాళ్ళందరూ వచ్చారని నేను రావాలా?" అంది! చివుక్కుమంది నామనస్సు: ఆమె బాగుండాలన్నదే యిప్పటికీ నా కోరిక!!



ఎవరైనా చూస్తున్నారేమో అన్న భయం తప్పితే తర్వాత జరగవలసిన 'కార్య' క్రమానికి యిద్దరికీ అభ్యంతరంలేదన్నది స్పష్టంగా తెలుస్తోంది ముఖాల్లో! నిరోధ్ లూ పిల్సూ వచ్చిన తర్వాత పడక ఒకచోటా పెళ్ళి మరోచోటా జరిగిపోతున్నా ఆనవాలన్నది అణుమాత్రంకూడా దొరకడంలేదు: సి. ఎ. పి. వారి 'అత్తవారిల్లు' చిత్రంలో వీళ్ళని కొత్తదంపతులు అనుకోగలమా మనం!!

మాంసంతినవచ్చుగాని దుమ్ములు మెడలో వేసుకునే మీలాటి వాళ్ళు వ్రాసినవి చదవటం మంచిది కాదేమోనని నాఅభిప్రాయం? ఏమంటారు?

దుమ్ములు మెడలో వేసుకోగలశక్తి ఆసత్యసంధతా పార్వతిని పెళ్ళాడిన పరమశివుడికి ఒక్కడికే వుంది. సత్యాన్ని చూడలేకపోతే అబలహీనత కు నేను బాధ్యుణ్ణికాదు!

శర్మగారూ! మీరాతలు చాలా యింట్రెష్టింగ్‌గావుంటాయి చదివినంతసేపూ. కాని చివరికి జ్ఞాపకం వుండిపోయేవి ఆడవాళ్ళని గురించి మీరు వర్ణించే వర్ణనలు మాత్రమే. కారణం ఏమిటి?

ఆకర్షణకు మారుపేరు ఆడది. ఆడదే సృష్టి. ఆడది లేకపోతే సృష్టేలేదు. ఆవర్ణనలు మీలో మిగిలిపోతే ఆది మీ మగతనానికి నిదర్శనం!

మాదిశ్శరాజేంద్ర-విజయవాడ

ఇప్పటికీ మీరు కృష్ణకు బ్రహ్మరథం పట్టడం మానలేదు, ఇకనైనా ఆ స్తోత్రం మానేస్తారా?

ఏస్తోత్రం చెయ్యమంటారో అదికూడా మీరే సెలవివ్వండి! ఫాలో అవుతాను!

జి. నాగేశ్వర్రావు-ముషిరాబాద్



కొండరాడపిల్లలకు వెనుకనుంచి ప్రారంభిస్తేతప్ప పేమ ఉధృతంగా రగలదు. జయ చిత్రకు రగిలిందిక్కడ: ఇంక ముందుకెప్పుడు తిప్పుకుంటాడా అన్న ఆరాటం కనిపిస్తోంది చూపుల్లోనూ చెక్కిళ్ళలోనూ సగంసగంగా రెడీ అయిన పెదవుల్లోనూ! శ్రీరామనాయుడు నిర్మించిన 'సావాసగాళ్ళు'లో చూడగలరు కృష్ణనీ జయచిత్రనీ!

ఎక్కడా ఎవరూ దొరక్కపోతే అక్క మొగుడే దిక్కన్నట్లు కాగడా రాకపోతే ఏవేవో పత్రికలు చదువుతూ వుంటాము. ఈ వీక్నెస్‌కు కారణం ఎమిటో చెప్పగలరా?

నాఅదృష్టం! అక్కమొగుడికి మరదలు దొరికినప్పుడుండే ఆనందం యింతా అంతా అని చెప్పలేం! పెళ్ళాం కంటె చిన్నపిల్ల—అందునా అంత వరకూ మగవాసన ఎరగని పరువు సుగంధం! అక్కకు తెలియకుండా సాగినంతవరకూ దాన్ని "వీక్నెస్" అనక్కర్లేదు!!

మోహన్‌కుమార్-విజయవాడ

కురుక్షేత్రం కర్ణ ఫొటోలు వేసేసి అమ్మేసుకుంటున్నారు చాలామంది పత్రికలవాళ్ళు. మీరుకూడా జయసుధలకూ జయచిత్రలకూ స్వస్తి చెప్పి కొన్నాళ్ళు కృష్ణనో రామారావునో వేసేసుకోవాలి ముఖచిత్రాలుగా! ఏమంటారు?

ముఖచిత్రాలు ఏవో వేస్తూ వుంటాను గాని నిజానికి నారీశర్స్ నాపత్రిక ముఖచిత్రాలకోసం కొంటున్నారంటే నమ్మలేను. అసలు 'సరుకు' లేనప్పుడు చీర ఎంత విలువైనది కడితే మాత్రం ఏం లాభం!!

అమెరికా అమ్మాయిలో దీవని చూశారా? నిజంగా తొలియౌవనం అంటే ఇదేనేమో అనిపించింది. ఏమంటారు!

యౌవనం అన్నదీ తొలియౌవ్వనం అన్నదీ అంత సన్నంగా పీక్కుపోయినట్టువుండదు. పిటపిటలమీద పరికిణీవేసుకుని సుతిమెత్తని ఎత్తుల్లో జవజవలు కదిలిస్తూ నడిచిపోతుంటే గుండెల్లో రైళ్ళు పరుగెత్తినట్టా ఎక్కడో ఎవరోపట్టి లాగేస్తున్నట్టూ అయిపోవాలి మగవాడు! నాకా ఫీలింగ్ రాలేదు. అంతకంటె సంద్రకళ వెయ్యిరెట్లు మెరుగు—ఒకదీపంవెలిగిందిచూడండి!

దసరాబుల్లోడిని సంవత్సరం ఆడించిన ప్రేక్షకులు సెక్రటరీని వందరోజులుకూడా ఆడించలేకపోయారు! అందులో వున్నదీ యిందులో లేనిదీ ఏమిటి?

అందులో జడలూ మెడలూ జబ్బలూ కనరాని కనిపెట్టించే వంపులూ ఎన్నో ఎన్నెన్నో ఎన్నో రకాలుగా కనిపించాయి వివిధ కోణాల్లో! సెక్రటరీలో చివరిదాకా సోదేగదా!!

1976లో ఏం సాధించారు. 77లో ఏం సాధించాలనుకుంటున్నారు?

76లో నన్ను కాపాడుకోగలిగాను! 77లో మిమ్మల్ని కూర్చున్నచోట కూర్చోకుండా కాలుకాలిన పిల్లిలా పరుగెత్తించాలనుకుంటున్నాను! దేనికో సమో మీరు వూహించుకోగలరుగా!!

ఎలాగడిపారు తుఫాన్ వారం రోజులూ అంత చలిలో?

మామంజుల గదిలోకి గాలీ, విశాల

(తరువాయి 10 వ పేజీలో)



వయసొచ్చిన పిల్లకు ఊహలు సర్వ సహజం. ఊహలతో ఒళ్ళు వేడెక్కి పోకుండడం అంతకంటే సర్వసహజం. చిత్రమేమిటంటే ఒళ్ళంతా వేడెక్కిన కొద్దీ ఎక్కడెక్కడో "తడి" కూడా సర్వసహజం. అది ప్రారంభమైన తర్వాత యీ రోజుల్లో తక్కిన దానికి తల్లిదండ్రుల అనుమతితో నిమిత్తంలేదు! తియ్యతియ్యటి తరితీపులతో ఎత్తు పల్లాలన్నీ కుతకుత లాడిపోతున్నట్టు కనిపిస్తున్న యీ ప్రభను మనం పి. ఎ పి. వారి 'అత్తవారిల్లు' లో చూడగలం!

సమీక్ష

సంసారంలో సరిగమలు

గతంలో శ్రీదాసరికి అసోసియేట్ కోటారెడ్డి. సంసారంలో సరిగమలు చిత్రానికి దర్శకత్వం వహించి గురువును మించిన శిష్యుడు అనిపించుకున్నాడు. సంసారంలో సరిగమలు ఒకరకం వైరైటీ వినోదాత్మకం. భావస్పందనలోనూ టేకింగ్‌లోనూ నటీనటులనుంచి కడుచక్కని ప్రతిభను రాబట్టడంలోనూ దర్శకుడు తగు సమర్థతను నిరూపించుకున్నాడు. తెలుగు తెరకు యిటీవల వస్తున్న నవతరంలో యీకోటారెడ్డిని ముఖ్యంగా చెప్పుకోవచ్చు అని నవ్వులూ ఒప్పుకుంటారు యీ చిత్రంచూస్తే. చంద్రమోహన్ కోటీశ్వరుడైన తండ్రి మాటకాదని ప్రభనుపెళ్ళాడతాడు. ఉద్యోగ రీత్యా మరో వూరుపోయి ఓయిల్లు అద్దెకు తీసుకుంటాడు. అదే యింట్లో మరో దంపతులు (గిరిబాబు రోజారమణి) వేరే పోర్షన్‌లో వుంటారు. గిరిబాబు జులాయి మనిషి. ఒక చెడిపె ముండను నమ్మి(క్షమించాలి—గిరిజారాణి) పెళ్ళాంకి అన్యాయంచేసి బలవంతంగా డైవర్స్ కాగితంమీద సంతకం తీసుకుంటాడు, పతనమైపోనున్నయీకుటుంబాన్ని ఉద్ధరించడానికి చంద్రమోహన్ దంపతులు పూనుకుని పెద్ద నాటకం ఆడతారు. యీ నాటకమే యీచిత్రంలోని అసలు కథ. చిట్టచివరికి గిరిబాబునూ రోజారమణినీ కలిపి గిరిబాబుకు సంక్రమించవలసిన ఆస్తిని పోకుండా కాపాడి కథను కడురమ్యంగా ముగిస్తారు.

ప్రభ తన పాత్రను చాలా హుషారుగా చేసింది. లేడిపిల్లలా చాకచక్యంతో పాత్రను నిర్వహించడమే కాదు— ప్రొగ్రెసివ్ నేచర్‌లో కూడా కవ్వించి పారేస్తుంది ప్రేక్షకుల్ని తన గ్లామరుతో. యిటీవల చిత్రాల్లో ప్రభ యింత గ్లామర్‌గా ఎందులోనూ కనిపించలేదు. మాటవిరుపులో ఎంతచురుకుతనో కంటిచూపుతో అంతగానూ అభినేత్రి అనిపించుకుంది. అలాగే చంద్రమోహన్ కూడా. ఎంత హుషారుగా నటించాడో అంతగానూ ''పాత్ర''గా జీవించాడు. చివరికి మంచి వాడైన విలన్‌గా గిరిబాబూ అతడిభార్యగా రోజారమణీ కూడా చక్కగా నటించారు. కథను రక్తి కట్టించిన ఒక హాశ్య పాత్రలో రాజుబాబు. మరో హాశ్యపాత్రలో నాగభూషణం ప్రశంసార్హులు. అతిథినటులుగా సత్యనారాయణ, కాకినాడ మంజుల కూతురుగా (గిరిబాబు నమ్ముకున్న రంగేళీపిల్ల) గిరిజారాణీ కథనానికి మరింత హంగు సమకూర్చారు. గతచిత్రాల్లో బొద్దుగా వుండవలసినంత లావుగా, ఎత్తుపల్లాలతో పిటపిటలాడిన గిరిజారాణి యిందులో హిందీ ఆర్టిస్టులా 'నాజూకు' పడిపోయింది! అయినా అందంగానే వుంది. ఫరవాలేదు!

బ్లాక్ అండ్ వైట్ చిత్రానికి నటీనటులకు వాడే దుస్తులు ఎలావుంటే సినిమా అందంగా వుంటుందో అనేకానేకమంది నిర్మాతలు యీ చిత్రం చూసి నేర్చుకోవలసి వుంటుంది. యీ సెలక్షనే ప్రభ అంత అందంగా వుండడానికి కొంత కారణం అనకతప్పదు. దాదాపు ఒకటి రెండు సెట్లలో వర్కుతో నెలరోజుల్లో యింతరసభరితమైన చిత్రాన్ని సమర్పించగలిగిన నిర్మాతలు (కాకినాడ) అభినందనీయులు. అలాగే కోటారెడ్డికూడా. పాటలు సుమారుగా వున్నాయి. భమిడిపాటి కొందరికే యింతమంచిమాటలు రాస్తాడేమో అనిపించింది యీచిత్రం చూస్తే. "మనిషికి కావలసిందీ కోరుకోవలసిందీ కాగితాలు కాదు జీవితాలు" వంటి ఎన్నో చక్కని కోటేషన్స్ దొరుకుతాయి యిందులో. అడుగడుగునా నవ్వుకోవగ్గ రసవద్ఘట్టాలు గల చక్కని చిత్రం సంసారంలో సరిగమలు!

అర్థంకాక చస్తున్నాం!

రెండు డబ్బింగ్ చిత్రాలు హిట్టయితే (రాజ రాజ చోళన్—బంగారు పతకం—రెండూ కూడా శ్రీజగ్గయ్య వాయిస్‌తో) ఆతర్వాత మరోమూడు వెళ్ళి ఫ్లాప్‌అయి మళ్ళీ డబ్బింగ్ మార్కెట్‌ను దెబ్బ తీస్తున్నాయి. డబ్బింగ్‌కు తగిన చిత్రమేది అన్నది మానేసి ఏదో ఒకటి డబ్ చెయ్యాలి అనుకుని ముందుకు పోతున్నారు కొందరు! కళావాచస్పతి శ్రీజగ్గయ్య వాయిస్‌తో జయలలిత శివాజీలు నటించిన 'బంధాలు-బంధుత్వాలు' నిజానికి బంగారుపతకంతో సమానంగా పోతుంది బాక్సాఫీస్‌దగ్గర. వచ్చిన చిక్కేమిటంటే యీలోపల మూడు అర్థంలేని ఫ్లాపులు పోయాయి! 'మన్మథలీల' సక్సెస్ చూసి 'శృంగారలీల' 'ప్రేమలీల' ఏమిటేమిటో తీసేశారు! ప్రజలు వెర్రివాళ్ళా మోసపోవడానికి? అనుకుంటే వాళ్ళ వెర్రితనానికి కూడా అనేక ఉదాహరణలు కనిపిస్తున్నాయి. ఏది ఎందుకు చూస్తున్నారో ఏమంచి చిత్రాన్ని ఎందుకు త్రిప్పికొడుతున్నారో అర్థం కావడం లేదు అస్మదాదులకు!

నిప్పు రవ్వలు

శబరిగా శ్రీమతి జమున

'సీతాకళ్యాణం''లో కైక పాత్ర జమున ధరించింది. అందుకు నిర్మాత 'యింత' అని కొంత యిచ్చాడు. తర్వాత 'వనవాసం'లో కూడా తనకు ఆపాత్రే నిర్మాత యిస్తాడనుకుంది. కాని సీతాకళ్యాణం దెబ్బతిన్న కారణంగా 'అంత'కు జమునను ఎన్నుకోలేకపోయాడు నిర్మాత. కాగడాశర్మ రెంఘుసాష్ల విజయలలితకు ఫోన్ చేశాడు కైకపాత్ర (వనవాసంలో) చెయ్యమని. ఆమె చేసింది. ఎంత యివ్వాలనుకున్నారో అంతాయిచ్చారు నిర్మాత. కాని ఒకయిబ్బంది వచ్చింది వనవాసంలో. 'వనవాసం'లో శబరి కావాలి. శబరిపాత్రకు ఎవరుపనికొస్తారన్నది ఒకప్రశ్న. నిర్మాత (శ్రీ పింజల సుబ్బారావు) కాగడాశర్మను అడిగారు సలహా! 'జమునను వేసుకోండి' అన్నాడు శర్మ! 'సీతాకళ్యాణం'లో జమున ఎంతఅడిగిందో అంతా యిచ్చాడు నిర్మాత. కాని ఈచిత్రంలో ఆమె అంతఅడిగితే ఇవ్వలేనన్నారు. పైగా కైకగా మరొకర్ని వేసేసుకుంటే ఇప్పుడు 'శబరి'గా అడిగితే బాగుంటుందా అని మధనపడిపోయారు. దెబ్బతిన్న (మహత్తర కళాఖండంతీసి) ఆనిర్మాత మేలుకోరి కాగడాశర్మ జమున యింటికి వెళ్ళాడు. నీకుబుద్ధిలేదంటే నీకుబుద్ధి లేదన్నంత వరకూ మాట్లాడుకున్నారు జమునా కాగడాశర్మా సరదాగా! మొత్తం మీదసీతాకళ్యాణంలో జమునఎంతతీసుకుందో అ...లో "వన్‌తర్డు" తీసుకుని శబరిపాత్ర చెయ్యడానికి ఒప్పుకుంది 'వనవాసం'లో!

శ్రీమతిజమున ఒకమాట అంది ఆసందర్భంగా కాగడాశర్మతో! అది శర్మ ఏనాడూ మరచిపోలేదు. "ఏనాడూ మీరు నాదగ్గరికి యిరికావాలి అని రాలేదు. మీకోసం చేస్తాను" అని!— అలాగే చేసేసింది శబరిపాత్ర! రేపు అది ఒక హైలైట్!

నిర్మాతలకువేలకిఉపయోగపడతారు జర్నలిస్టులు అప్పుడప్పుడు. కాని జర్నలిస్టు యిబ్బందిలో వుండగా ఏ నిర్మాతాఉపయోగపడడు!! డిగ్నిటీ మైన్టైన్ చేస్తారు పైగా! శ్రీ పింజల సుబ్బారావును గురించి అంటున్న మాటలు కావివి!


అల్లురామలింగయ్య ఏమిటి తమాషా!!

తెలుగులో తీసిన దేవుడేదిగివస్తే చిత్రం కంటె తెలుగులోకి డబ్ చేసిన బంగారుపతకం ఎక్కువ లాభాల్నీ పేరు ప్రతిష్టల్నీ తెచ్చింది శ్రీఅల్లురామలింగయ్యకు. కాని లాభాలుహెచ్చుశాతం కొనుక్కున్నవాళ్లు (జిల్లాలవాళ్ళు)కొట్టేశారు. బంగారుపతకం అంత లాభాన్ని తెస్తుందనుకుంటే శ్రీరామలింగయ్య అమ్మేసుకునేవాడు కాడు!!

ఇప్పుడు—యింతవరకూ శ్రీరామలింగయ్యపట్టిందల్లాబంగారమౌతోంది. బంగ్రోతుభార్య హిట్! దేవుడేదిగివస్తే హిట్! డబ్‌చేస్తే హిట్!

ఇప్పుడాలోచనలో పడ్డాడు రామలింగయ్య—నెక్స్టు ఏమిటని! ఏదీవొరకడంలేదు. దొరికేదాకాతియ్యడుగ్యారంటీ! అల్లురామలింగయ్య వున్న ప్రతిచిత్రం బ్రహ్మాండంగా పేలుతుంది. హాశ్యనటుడుగా ఫస్టు మార్కులు యిస్తూ ఆయనవే. "సంసారంలో సరిగమలు" చూసిన పత్రికలవాళ్లు నిర్మాతన్ని అడిగారు "యిందులో రామలింగయ్య లేని లోపం"కనిపిస్తోందని! అల్లురామలింగయ్య యితర్లకురాని నవ్వు తను నవ్వడు. తననవ్వితే అందరూనవ్వాలి!

"మీనెక్స్ట్ పిక్చరు ఏమిటి?" అని అడిగాడుకాగడాశర్మ "సజెస్ట్ చెయ్యండి" అన్నాడు రామలింగయ్య. "మహల్ తియ్యండి" అన్నాడుశర్మ! ఆలోచనలో పడ్డాడు రామలింగయ్య. రామలింగయ్య వస్తుతహా ఆర్థికంగా ఒకప్పుడు గొప్పవాడుకాడు—అలాగే ఒకప్పుడు టీచరూ కాడు. కాని యిప్పటికే టీచింగ్స్ నేర్చుకుంటున్నాడు. అహంకారంలేని ఆర్టిస్టు; యింకా ఏదోసాధించాలన్న ఆర్టిస్టు. ఎప్పుడూ సలహాకోసం పరిభ్రమిస్తూనే వుంటాడు. రామలింగయ్య. ఏనాడూ రోడ్డున పడడు. పడ్డవాళ్ళు కష్టలకూ కార్పణ్యాలకూ తలపడి ఎన్. ఎస్. కృష్ణన్‌లాగా త్యాగరాజభాగవతార్ లాగా నమసిపోతూనే వుంటారు. శ్రీ రామలింగయ్య తదుపరి చిత్రం'మహల్' అయితే! మంచివాడు— వివేకి — ఎప్పుడూబాగుంటాడు!



తెలుగు సినిమా సంగీత దర్శకుల్లో శ్రీతాతినేని చలపతిరావుకున్న స్థానాన్ని అభివర్ణించడం పటికిబెల్లంతియ్యగా వుంటుందని చెప్పడం వంటిదే. ''ఇన్ని పాపులరైన పాటలకర్త'' అని తెలుగురంగంలో ప్రప్రథమంగా చెప్పుకో దగ్గ వ్యక్తి శ్రీతాతినేని. ఈమధ్య హైదరాబాదులో ఆయనకు జరిగిన ఘనసన్మానం నిజంగా ఒక చరిత్ర. కొంతకాలం గడచిపోయినతర్వాత ఆసన్మానచరిత్రను యిప్పుడిక్కడ పునరుల్లేఖించడం చర్విత చర్వణమే అవుతుంది. గవర్నరు భండారే నుంచి సన్మానపత్రం అందుకుంటున్న శ్రీ తాతినేని త్రికాలోక... అనంతంగా అభివర్ణించింది కొన్ని వారాలపాటు!

పద్మప్రియ పాత్రలో శ్రీవిద్య దాసరిఛాలెంజ్!

ఆ పక్క దాసరిమేఘాన్నీ యీ పక్క బాలచందర్ మేఘాన్నీ కొట్టి పారేసే మధ్యలో 'ఆఫీస్‌బోయ్ గోపాల్' అని వేశాడు నిర్మాత రాఘవ తన 'తూర్పుపడమర' యాభై యవరోజు ప్రకటనలో! ఆఫీస్‌బోయ్ ఎంతో అవసరం నిజంగా ప్రొడక్షన్‌కి. కాని ఆఫీస్‌బోయ్ డైరెక్టరుతో సమానమవుతాడా అన్నది చాలామందికి అర్థంగాని ప్రశ్న! ఎందుకుకాడు? అని రాఘవ అంటే అందుకూ ఒప్పుకోవాలి సోషలిజాన్ని కోరుకునే ప్రతివ్యక్తీ!

శ్రీ పుల్లయ్యగారు మాట్లాడుతూ "ఏమైనా యిది బాగుండలేదురా" అన్నారు కాగడాశర్మతో ఫోన్‌లో. చాలామంది యిలాగే అన్నారు. జరిగిందేదైనా కావచ్చుగాని సింపతీ దాసరి కొట్టేశాడేమో నన్న భయంకూడా కలిగింది కొందరికి!

ఆ తర్వాత దాసరి దర్శకత్వం వహించిన ఒక కొత్త చిత్రం ప్రారంభోత్సవానికి వెళ్ళాడు కాగడాశర్మ. "ఏమిటీ పరిస్థితి" అని అడిగాడు.

దాసరి తడుముకోకుండా దడదడా చెప్పేశాడు జవాబు!

"ఇప్పుడు నేను యిక్కడేవున్నాను. మీరు సరాసరి నా యింటికి వెళ్ళి చూడండి. రాఘవ ఫొటో ఒక్కటే నా యింట్లో వేళ్ళాడుతూ వుంటుంది. అంతకంటె ఆయన్ను గురించి ఏం చెప్పాలి నేను"- అన్నాడు దాసరి!

"నన్ను దర్శకుణ్ణి చేసింది తొలిసారిగా ఆయన! అవిశ్వాసం నా కుండదనుకుంటే నేను మనిషినికాను" అన్నాడు కూడా దాసరి!

కాగడాశర్మ దాసరి యింటికి వెళ్ళి వేళ్ళాడుతూన్న రాఘవ ఫొటోను చూడలేదు! అదో పదిరూపాయలఖర్చు టాక్సీకి! కాని నమ్మాడుఆయనమాటల్ని!

"నా తూర్పు—పడమర రీరికార్డింగ్‌కురాలేదు. డబ్బింగ్‌కు రాలేదు" అన్న రాఘవ చెప్పిన అంశాలన్నీ దాసరి ముందుంచాడు కాగడ శర్మ.

"నేను అయిదు చిత్రాలకు ఒకేసారి పనిచేస్తుండగా నన్ను తన చిత్రానికి పనిచెయ్యమని అడిగారు రాఘవ. వున్నపరిస్థితి చెప్పాను. ఇదిగో-యీ కేశవరావుగారే అప్పుడు మాయిద్దరికీ మధ్యవున్నారు- (చూపించారు దాసరి కేశవరావుగార్ని) అంత బిజీలో ఎంత చెయ్యగలనో అంతాచేశాను — కాని యిలా జరిగింది చివరికి — అంటూనే శ్రీ దాసరి తను డబ్బింగుకూ రీరికార్డింగుకూ ఎలా అటెండ్ కాలేకపోయిందీ వివరించారు!

తను తయారుచేసిన దర్శకుడు తనను నిర్లక్ష్యం చేశాడన్న తపన రాఘవకు వుండచ్చు. తనకున్న కమిట్‌మెంట్సులో తనూ సరైన న్యాయం రాఘవకు చెయ్యలేక పోయానన్న బాధ దాసరికీ వుండచ్చు!

(తరువాయి 13 వ పేజీలో)



బ్లౌజ్ అన్నది బిగువైన ఎత్తులమీద మరింత ఆకర్షణకు తప్పితే ఒళ్ళుదాచుకుందుకు కుట్టించుకునేది కాదీ రోజుల్లో! అంతంతగా చూపిస్తూ రావమ్మన్నట్టుగా వూరిస్తూనే ఎవడైనా వెంటబడితే "అదిగో నన్నుటీజ్" చేస్తున్నాడనే ఆకతాయి పిల్లలుకూడా లేకపోలేదీరోజుల్లో. ఇక్కడ ప్రభ చూపుల్ని బట్టి ఆ కొంగు పట్టుకున్న వాడెవడో కాస్సేపట్లో కూలిపోయేంత అదృష్టవంతుడే అనక తప్పదు! పి.ఎ. పి. వారి 'అత్తవారిల్లు'లో చూడచ్చు సగంసగం చూపించేసిన ప్రభ సోయగాల్ని !!

మాటా-మంతీ

రాజా కథ!

రాజా ప్రివ్యూషో చూసిన తర్వాత కాగడాశర్మ అభిప్రాయమే కాదు— చాలామంది అభిప్రాయం "పరమ బోరు"! "ఉత్త ట్రాష్"! "తలనొప్పి"!

ఇదే అభిప్రాయం చెప్పాడు కాగడాశర్మ శోభన్‌బాబుకి ఫోన్‌చేసి! "యీ సంవత్సరం అంతా యిలాటి సినిమాలే వచ్చాయేమిటి మీకు" అని కూడా అడిగాడు. "సారీ! యికముందు కథల విషయంలో జాగ్రత్త పడతాను"అని హామీ యిచ్చాడు బాబు శర్మకి!

అతివిచిత్రం! "రాజా" బాగాపోతోందట! మినిమం 10 వారాలు పోతుందట! ఇదిఒక నెల్లూరువిలేఖరి చెప్పిన వార్త!

'రాజా'లో యింట్రవెల్ దాకా శోభన్‌బాబుకు తలనొప్పి! బ్రతకదోవని డాక్టర్లే చెప్పేశారు! కాగా యింట్రవెల్‌వరకూ చూసిన వాళ్ళకి (మద్రాసులో) కూడా వచ్చింది తలనొప్పి! ఆతర్వాత హీరో-సత్యనారాయణ! ఎంతోత్యాగంచేస్తాడు హీరో కుటుంబాన్ని కాపాడ్డం కోసం. కాగా శోభన్‌బాబు డమ్మీ!!

ప్రజలు ఆదరిస్తున్నారట యీ చిత్రాన్ని! ఏది ఎందుకు చూస్తున్నారో ఏది ఎందుకు చూడ్డంలేదో అర్థంకాక ఛస్తున్నారు మద్రాసు పారిశ్రామికులు!

మహత్తర కళాఖండం సీతాకళ్యాణాన్ని గోవింద కొట్టించారు! హీరోకే 'తలనొప్పి' అనిపించిన చిత్రాన్ని చూసి జేజేలు కొడుతున్నారు!?

చిత్రమేమిటంటే 'రాజా' బాగా పోతోందని నెల్లూరు విలేఖరి చెప్పిన వార్తలో సత్యంలేదన్నది మరో లేటెస్టు వార్త! ఏ వార్త అయినా టెంపరరీయే యీరోజుల్లో!

"ఆదుర్తిచిత్ర" ప్రారంభం

కీ॥ శే॥ ఆదుర్తి సుబ్బారావు అన్నపూర్ణాకి డజను చిత్రాలకు దర్శకత్వం వహించారు. దాదాపు అన్నీ హిట్ అయాయి. ఇప్పుడు ఆదుర్తి కుటుంబానికి కృష్ణ విజయనిర్మల సహకరిస్తున్నారు. ఆదుర్తిచిత్రలో కృష్ణ విజయనిర్మల నటిస్తున్నారు. విజయనిర్మల దర్శకత్వం వహిస్తోంది.

ఎడిటర్స్ మెయిల్

(7 వ పేజీ తరువాయి)

మైన— సెంటువాసనలు గుమ్మనే లంగాలోకి చరీ ప్రవేశించలేవు షల. స్త్యుడికి నీకు కొడుకు పుట్టాడు (రావణుడు) పెరిగాడు. సీత నెత్తుకొచ్చాడు. రాముడొచ్చి చంపేసాడు అని ఎవరో చెప్పేంతవరకూ అంత రామాయణమూ కూడా తెలియలేదట. ఒక రోజున భమిడిపాటి రాధాకృష్ణ ఫోన్ చేసి చెప్పాడు 'వారం రోజులు పెద్ద తుఫాన్‌వచ్చి నిన్ననే తగ్గింద'ని!

నాగేశ్వరావునీ దీపనీ వేసి లైలామజ్నూ తీస్తే ఎలావుంటుంది?

భానుమతి పాత పిక్చరు రిలీజ్ చేస్తుంది కృష్ణ దేవదాసుమీద నాగేశ్వరావు దేవదాసు వేసినట్టుగా!!

వెన్నిరాడై నిర్మల అప్పుడూ యిప్పుడూ ఒకేలా కాపాడు కుంటోంది విగ్రహాన్ని. ఇన్ని భాషల చిత్రాల నలుగుగులో యిలా కాపాడుకోవడం ఎలా సాధ్యమైంది?

రోజూ 'పళ్ళరసం' ప్రతి తారా సేవిస్తుంది. వెన్నిరాడై నిర్మల పేర్ పెట్టి తాజాసరుకునే తెచ్చుకుంటుంది. ఏపండు ఏపరిస్థితిలో ఎంత ఆరోగ్యమో ఏ పండు ఏపరిస్థితిలో ఎంత అనారోగ్యమో కొందరికి మాత్రమే తెలుసు! తారల ఆరోగ్యాలూ విగ్రహాలూ వారుసేవించే "పళ్ళరసం"మీద ఎక్కువ ఆధారపడి వుంటుంది నిజానికి!

పి. వి. చలపతిరావు-గుడివాడ

లోగడ ఎవరికర్థమైనా కాకపోయినా నాకైనా అర్థమయ్యేది నా హేండ్ రైటింగ్. ఇప్పుడు నాకుకూడా అర్థంకావడంలేదు. మీసలహా?

ఆలోచనల గుర్రాన్ని కొస్త స్పీడు తగ్గించి నడపండి. వూహలతోబాటు అంతస్పీడుగా కలం పరుగెత్త లేద ప్పుడప్పుడు! నేనూ అంతే. "ఇదే మిటిసార్"అని అడుగుతూ వుంటాడు మా చిట్టిబాబు తరచుగా — నేనే తికమక పడిపోతూ వుంటాను నేను రాసిందేమిటో నాకే అర్థంకాక!!

కె. రామారావు - హైదరాబాదు

కృష్ణ జైపూర్‌కు చాలామంది పత్రికా విలేఖరులను తీసుకు వెళ్ళాడట. మీపేరు వినబడలేదు. మీరెందుకు వెళ్ళలేదు?

ఆరు రోజులు రైలుప్రయాణం! ఎవడ నుభవించగలడంత ఖర్మ! నావల్ల కాలేదు!

దుఃఖంతోవున్న ఆడదాన్ని ఓదార్చలేక విసిగిపోయాను ఒకరోజున. ఆడదాని విచారాన్ని త్వరగా తగ్గించాలంటే మీరైతే ఏంచేస్తారు?



పెక్కన్నది పెద్ద వ్యాపారసాధనం యీరోజుల్లో. ఆడపిల్ల పైట ఎంత పూర్తిగా తొలగిస్తే అంతగానూ రాల్తాయి డబ్బులన్నది నిర్మాత ఆశ. నిర్మాత ఎంతగా తొలగిస్తే ప్రజల్లోగ్లామరూ మార్కెట్లో డిమాండూ అంతగా పెంపొందుతాయని తారల ఆశ. ప్రభకు ఆమధ్య కంటె యిప్పుడు కాస్త 'ఆడపిల్ల కుండవలసిన ఒళ్ళు' పట్టింది అని పిస్తోంది పి. ఎ. పి. వారి 'అత్తవారిల్లు' తాలూకు స్టిల్స్ చూస్తుంటే!

స్కాచ్ విస్కీ పట్టుకొచ్చి బలవంతంగా మూడు పెద్ద పెగ్గులు పోసెయ్యండి గొంతులో, ఇంకా తగ్గకపోతే రెండు కాంపోజ్ టేబ్లెట్లుకూడా వేసెయ్యండి. తర్వాత ఛస్తే ఏడవదు —ఓపికుంటే మీరేడవాలిగాని! ఇది ప్రాక్టికల్‌గా ట్రై చేసిచూసి సక్సెస్ అయాను యీమధ్యనే!!

ఆర్. శ్రీరామచంద్రమూర్తి- వినుకొండ

ఆనందానికి హద్దులుండవంటారు. అందుకు నిదర్శనం?

హద్దులుంటే అంతబరువైన డబుల్ కాట్ జరిగి జరిగి చివరికి గోడ కెందుకు గుద్దుకుంటుంది! నర్సైన ఆనందమన్నదానికి హద్దన్నది ఏదీ వుండకూడదు!

పదహారేళ్ళ పెర్ పెట్టి సొష్టవాలు పొంగే కన్నెపిల్ల సడన్‌గా ఎదురైతే మీచూపు ముందుగా ఎక్కడ పడుతుంది?

క్రిందనుంచి చూసుకుంటూ పోతే మొదటి చుట్టుకొల్త మరీపెదల్పుగా ఎక్కడుంటుందోఅక్కడ! అప్పటికే అగ్నిరగుల్తుంది ఒంట్లో! —ముఖం నుంచి చూట్టం ప్రారంభిస్తే ఆతర్వాత క్రిందికిదిగినకొద్దీ ఎక్కడ ఎక్కువ చుట్టుకొల్త పెరుగుతుందో అక్కడ! ఈ రెండూ మనం పదేపదే చూసినతర్వాత ఆపిల్లరాక 'సడన్'గా జరిగించాలంటే ముందే పరిచయం వుండా అన్న ప్రశ్నకూ ఆలోచనకూ ఛైన్స్ లాప్సేకూ అవకాశం ఛస్తే వుండదు! అయితే—ఆటైముకి యింట్లో నిరోధ్ రెడీగావుండాలి! లేదా నెల్లాళ్ళ తర్వాత వీపు సాపుచేసేస్తారు వాళ్ళ వాళ్ళు!!

శర్మగారూ! మీకు పూర్ణ సంతృప్తి కలిగించిన సంఘటన ఒకటి చెబుతారూ?

దాదాపు పదేళ్ళ తల్ల క్రిందులుగా తపస్సు చేశాను పసిడి పరువాలు పర్వతాల్లా పొంగే ఓ పిల్లకోసం. లొంగలేదు — కాని చనువుగా వుండడంకూడా మాన లేదు! ఓ రోజున అనుకోని, ఆశించని ఓపరిస్థితిలో ఒట్టి నైట్‌గౌను మాత్రమే వేసుకుని వాలిపోయిందిఒళ్ళో తలుపు టక్కున వేసేసి! ఊహించలేదు, రెడీ కాలేదు, ఏమిటో ఏదోఏదో అయిపోయాను: ఒక్కరెండు పెకన్ల తర్వాత వద్దాను మళ్ళీ ప్రపంచంలో. అంతే! మర్నాడదిగాడు పక్క నున్న హోటలువాడు తెల్లవార్లూ ఆనీళ్ళ చప్పుడేమిటని!! మరచిపోలేను ఆతొలి సంఘటన!

ఎమ్మెస్రావ్-తాడేపల్లిగూడెం

శర్మగారూ! స్వీట్ గరల్ దీపపై మీ అభిప్రాయం?

రామరామ—నాకు నచ్చలేదు మొర్రో అంటుంటే యింతమంది రీడర్స్ యిలా చంపేస్తున్నారేమిటి నన్ను! బ్రాహ్మడూ నల్లమేకా కథలా వుంది చివరికి!

నేనూ నా మిత్రులూ కలిసి జయసుధ ఫాన్స్ అసోసియేషన్ నెలకొల్పాము. ఆమె జవాబివ్వలేదు సరిగదా ఏరెస్పాన్సూ కూడా లేదు. అసోసియేష వుంచమంటారా తీసెయ్యమంటారా?

నేనూ ఓఅమ్మాయికి 'సంఘం'? నిలబడదామనుకున్నాను ఒకనాడు. ఆమెనుంచి రెస్పాన్స్ లేదు. ఆమె యింటి ఎదురుగా మరో అమ్మాయి వుంది. 'నాబోర్డు'అక్కడతగిలించేశాను ఓ మంచిరోజు చూసుకుని. అభిమానమన్నదీ ప్రేమన్నదీన్నీ రెండువైపుల నుంచీవుండాలి. వన్‌వేట్రాఫిక్ అంటే నాకు సుతారామూ కిట్టదు. ఎత్తెయ్యండి వెంటనే: జయసుధలో సుధ తీసిపారేసి శుభ చేర్చెయ్యండి!!

(ఊరూ పేరూ లేదు) కాకినాడ

దసరాబుల్లోడు సొగ్గాడు అల్లూరిసీతారామరాజు దేవుడుచేసిన మనుషులు యీ నాలుగు చిత్రాల్లో వందరోజులకు దేనికి ఎక్కువ వసూళ్ళు వచ్చాయి?!

జయసుధ జయప్రద జయచిత్ర మంజుల వీరిలో ఎవరందగత్తె అంటే ఏంచెప్పగలం! కావలసింది వాళ్ళ అందంకాదు-మనగురించి మనం ఆలోచించుకోవడం! నాలుగూ నాలుగే! కల క్షన్లు మనకి రావు!!

కృష్ణ సొంతసినిమాలు నిర్మించడానికీ శోభన్‌బాబు నిర్మించ లేకపోవడానికీ కారణం?

కృష్ణకి రత్నాల్లాటి తమ్ముళ్ళున్నారు మణిపూసలాటి పెళ్ళాం వుంది. దాన్నే బలగం అంటాం మనం. శోభన్‌కి ఆ అవకాశాలు తక్కువ. పైగా తనమీద తనకే నమ్మకం తక్కువ—పరాయి వాళ్ళనెలా నమ్మగలడు!!

కె. శ్యామ్—హైదరాబాద్

బాపు విశ్వనాధ్ దాసరి వీరికంటే మొన గాడా శ్యామ్‌బెనిగల్?

అని జయరాం నమ్మకం. వెనుక దన్నుగా నిలబడ్డ వాణిశ్రీ ఉద్దేశం! మధ్య మనకెందుకు: హిందీ డైరెక్టర్ చేత బడాబడా తెలుగు డైరెక్టర్లని పడగొట్టించేస్తుందేమో చూద్దాం!!

ఎస్. ఆర్, స్వామి—రాజమండ్రి

కల్చరన్నదీ సంస్కారమన్నదీ పుట్టుకతో వస్తుందా పరిసరాల్లో వస్తుందా?

కొందరికి దేనిలోనూ రాదు. మధ్యలో అంతస్తు వస్తే మరిఅంతే! పట్టుకోలేం! సహజంగా పుట్టుకన్న దానిలో కొంత ఎప్పుడూ వుంటుంది. దాన్నే 'బర్త్" అంటాం!!

'యౌవనం మురిపించింది' చూశారా? పరమచెత్త: ఏమంటారు?

మూడు మంచి డబ్బింగ్ చిత్రాలు వచ్చి మార్కెట్‌ను కొడితే ఒకచెత్త చిత్రం వచ్చి మొత్తం ఖూనీ చేసేస్తోంది! ఏంచెప్పను!!

ఎడిటర్స్ మెయిల్

(6 వ పేజీ తరువాయి)



వయస్సు ఒళ్ళూ వున్న ఆడపిల్ల ముక్కాలిపీటమీద ఓకోణంమీద కూర్చుని బలమైన కాళ్ళమొదళ్ళను చూడిస్తుంటే ఏ థ్రిల్ కలుగుతుందో అంతకంటె ఎక్కువ థ్రిల్లే కనిపిస్తోందిక్కడ: ఆడవాళ్ళందరికీ చేతులుంటాయి. కాని పైకెత్తినప్పుడు యింత అందంగా, ఏవోతెరిచిపెట్టినంత ఆకర్షణగా కొందరికే వుంటాయి. జ్యోతిలక్ష్మి జారుడులకే బెదురుపుట్టించే యీబాహా మూలాల్ని బాలయ్య సమర్పిస్తున్న 'ఈనాటిబంధమేనాటిదో' లో చూడగలరు ప్రేక్షకులు!

మీరు మందు మంజుల అంటూవుంటారు. నాకు అనుభవంలేదు. మందు తాగితే ఏం జరుగుతుంది? ఆతర్వాత జరిగేదేమిటి? వివరిస్తారా!

మందు ముట్టుకోనంత వరకూ మామూలు చన్నీళ్ళ స్నానంలా వుంటుంది శృంగారమన్నది. మూడు మీరూ రెండు మీ "మనిషీ" వేసుకున్న తర్వాత పరుపు యీ ప్రక్కకు పడిపోతే మీరుఆవక్కకు పడిపోయారన్న సంగతే మీకు తెలియదు. తూర్పుగోడ దగ్గరగా వచ్చేస్తూ వుంటుంది, దక్షిణంగోడ అడ్డం నిలబడుతూ వుంటుంది. పైన ఎవరో ఒకర్ని ఒకరు చంపేసుకుంటున్నారన్నంత రణగొణధ్వనులూ మూలుగులూ వినిపించేసి క్రిందవాళ్ళు వచ్చి తలుపు దభదభా కొట్టేంతవరకూ మీరు ఎంతగా ఎంతెంతగా ఏంచేసేసుకున్నారన్నది తెలియదు! "పాతికేళ్ళ పాడు బ్రతుక్కంటె యీఒక్కరాత్రి చాలు ఆడదన్న దానికి—పొందిన వలపు" అని అరిచింది మా మంజుల ఓ రోజున ఆలాభయపడి పైకి వచ్చే పైన వాళ్ళని మందలిస్తూ! సిగ్గు పడి వచ్చారు మొగుళ్ళతో వచ్చిన ఆడవాళ్ళు!

మీది తూర్పుగోదావరి జిల్లా. అన్ని సినిమాల షూటింగులూ రాజమండ్రీ ప్రాంతాల్లోనే జరుగుతున్నాయి. రాజమండ్రీ కేంద్రంగా ఎందుకు స్టూడియోలు కట్టించటానికి పోరాడరు మీరు?

రాజమండ్రీమీద నాకో ప్రేముంది. ముఖ్యంగా మెరకవీధిమీద ఓ అభిమానం వుంది. అది చెడిపోయిందేమో యీ సినిమావాళ్ళతో అని నా భయం! నిజం. నమ్మండి! పోతే, ఒక దుర్వార్త విన్నాను—రాజమండ్రీ పాడైపోయిందటగా! యిప్పుడు ఆ అందాలన్నీ ధ్వంసం అయిపోయాయటగా! ఇంకెందుకు రాజమండ్రీ? మెడ్రాసేమెరుగు!!

గోటేటి ఆఫ్‌సెట్‌లో వేస్తున్నారు పత్రిక. మీరెందుకు వెయ్యలేరు?

గోటేటి మంచివాడు. ఆయన "విద్యావిశారద" తెలుగు సాహితీ విపంచిని మేళవించి ఏదేమిటో తెలుసుకున్న మంచి"వాడు రాజుబాబుఆయనకు డబ్బిచ్చాడు. కాగడాశర్మకున్న పలుకుబడి తనకు లేనందుకు బాధపడుతూ "కాగడా శర్మలా" బ్రతకదల్చానని ఎనౌన్సు చేస్తూ పెట్టాడాతర్వాత గోటేటి ఆఫ్ సెట్ పత్రిక! నాకెవడూ డబ్బివ్వలేదు. నేను పెట్టలేకపోయాను. పోతే నాకు కూడా సాయంచెయ్యమని రాజుబాబుని అడుగుదామనుకున్నాను ఓరోజున. కాని మాగాపురామన్ కుటుంబనిధికి సహాయం చెయ్యమని నేను ఫోన్ చేస్తే "నువ్వెవడివిరా అడగడానికి? రామన్ కుటుంబానికి నేను దేస్తాను" అన్నాడు మంచి "మజాలో" వుండి! ఆరోజే నమస్కారం చేశాను ఆ అపర కర్ణుడికి! గోటేటి "మంచి"తనం నాలో లేదు! అందుకే ఆ మహనీయుడు (రాజుబాబు) నన్ను గుర్తించలేదు!

తారలందరూ హీరోలతోసహా ఒక రోజుల్లో సంజీవరెడ్డికి హారతులు పట్టారు. ఇప్పుడాయన ఎక్కడున్నదీకూడా వీరికి తెలియదు. తర్వాత శ్రీబ్రహ్మానందరెడ్డికి. తర్వాత శ్రీపి. వి. కి! ఇప్పుడు శ్రీజలగం మండలి రంగారెడ్డి వగైరాలకు! మీ కామెంట్?

మనం కొన్నాళ్ళు మహమ్మదీయుల్ని కొల్చాం. తర్వాత రాయల్ని చోళుల్ని కొల్చాం. తర్వాత బ్రిటిష్‌వాళ్ళని కొల్చాం. మనం ఎవరో ఒకర్ని కొలుస్తూవుండడం మామూలే. అది మన జాతి సౌజన్యం. రేపు జలగం బదులు మరొకరూ మండలి బదులు మరొకరూ వస్తే వాళ్ళనీకొలుస్తాం. నీరాజనాలర్పిస్తాం. అవసరమైతే రైళ్ళ తగలబెడతాం. ఒద్దనుకుంటే రైళ్ళకే దండలువేస్తాం. మనయిష్టం! ఎవడు మన్ని అడిగేవాడు? ఇక తారలంటారా? వాళ్ళూ మనలాటి మానవ మాత్రులే. అధికారం అందర్నీ లొంగదీసుకుంటుంది. కాకపోతే అది అధికారమే కాదు.!!!

హైదరాబాదులోవున్న 'జర్నలిష్టుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ పేకేటి శివరాం "మీరే జర్నలిష్టులు - మీరే పరపతి పలుకుబడి సర్కులేషనూవున్నవారు—మద్రాసు జర్నలిష్టులకు ఏదీ లేదు - సర్కులేషన్ లేదు, వాయిస్‌లేదు-అవంటే నాకుపడదు అన్నాడు! మీ కామెంట్?

శివరాం మనోవేదనలలో వున్నప్పుడూ మానసిక కల్లోలాల్లో పడ్డప్పుడూ దగ్గరుండి ధైర్యం చెప్పి నడిపించినవి మద్రాసు పత్రికలే. అనకూడదుచెప్పకూడదు. కాని ముఖ్యంగా కాగడా. అంతంత మాటలు ఆయన అనివుంటే క్షంతవ్యంకాదు. గోవధను ప్రభుత్వం నిషేధించినట్టే అప్రసంగాల్ని హృదయమున్న జర్నలిష్టులు నిషేధించాలి, ఇన్ని పత్రికలు వచ్చాయి. పరిశ్రమలో జర్నలిజానికి గౌరవం పెరిగించనుకుంటున్నాను?!

వచ్చింది! ప్రకటనలు యివ్వలేక నిర్మాతలు చస్తున్నారు. చెప్పింది చెప్పినట్టుగా (తమపేరుతో) రాయలేకపోతున్నారని తారలు చస్తున్నారు! దిన వార పత్రికల పొగడ్తలు తాము భరించలేకపోయినా ప్రజలు జీర్ణించుకుంటున్నారేమో అన్న ఆపోహాలతో అనుమానాలతో నిర్మాతలు చెడిపోతున్నారు!

శ్రీమతి జమునకు మీ ఎడ్వైజ్?

ఈ కొత్తతారు కొందర్లోనే ఎండిపోతారు-అప్పుడునిర్మాతలు సిగుమ్మంలోనే నిలబడతారు-అంతవరకూ ఓపికతో ఎదురుచూడమని. శ్రీసహజమైన లావణ్యాలూ సౌకుమార్యాలూ ఎత్తు పల్లాలూ తులికేపిల్ల యిప్పటికీ జమున మాత్రమే! నన్ను వర్ణిస్తావా-ఛీ అనచ్చు ఆమె! కాని నిజం అంతేగా! వర్ణన మీద ఆధారపడ్డ పరిశ్రమలో "వర్ణం" మీద మాత్రమే బ్రతగ్గలననుకుంటోంది పిచ్చిపిల్ల! !

మిథునం—ఎస్. పురం

సినిమాల్లో చేరిన ఆడది శీలవతి కాదని రాసేరాతలు అబద్ధమనీ, అలారాసేరాతలు నమ్మవద్దనీ, అలారాసేవాళ్ళుచెడ్డ జర్నలిష్టులనీ కొందరు తార లంటున్నారు. మీ జవాబు?

చిత్రానికి అయిదువేలుకూడా రేటులేని తార మూడుచిత్రాలుకూడా పూర్తికాకుండానే ఓపెద్ద కారూ ఓ పెద్దబంగళా ఓపెద్ద హోదాయలూ ఓపెద్ద స్టేటస్సూ మైన్‌టైన్ చేసేస్తోంది! ఎవడి స్తున్నాడట ఆడబ్బు! ప్రముఖతార ఆస్తి బేరీజు వేస్తే-బ్లాక్ మనీకూడా కలిపేస్తే- సంపాదించినదానికి యాభైయింతలు కనిపిస్తోంది. ఎక్కణుంచి వచ్చిందట ఆ డబ్బంతా? తేనాంపేట కొబ్బరితోపుల్లో గుడిసెల్లో బ్రతికిన చితికిపోయిన ఆడది యీనాటి ప్రముఖ నటి! ఆస్తిపాస్తులా — అడగమనండి గవర్నమెంటును ఖచ్చితంగా—నేను చెబుతానుజవాబు"ఎక్కణ్ణుంచి వచ్చిందో!"

విశ్వనాథం సత్యనారాయణ-జమ్ములమడుగు

జయచిత్ర జయసుధలలో ఎవరు అందగత్తె?

"నా కంటికాడువాండ్రందరును ఒక్కమచ్చునసే కానిపింతురుగాన చక్కదనములలో ఎక్కువ తక్కువలు నిర్ణయింపజాలను" అన్నాడో మహాకవి! మనంకూడా అంతే! అవసరాన్ని బట్టి పనిమనిషైనా ఒకటే! అవకాశాన్ని బట్టి పర్వీన్‌బాబీ అయినా ఒకటే!

డి. వి. మోహన్-కర్నూలు

దేవుడే గెలిచాడు చూశారుగదా? చచ్చిపోయిన మనిషి తాలూకు ఆత్మ నిజంగా బ్రతికున్న మనిషిలో ప్రవేశించగలదంటారా?

ఎడిటర్స్ మెయిల్

ఎన్నో వున్నాయి దృష్టాంతరాలు. మధుబాల ఆత్మ యోగితాబాలిలో ప్రవేశించిందట. విజయశ్రీ ఆత్మ మా మంజులలో ప్రవేశించినట్టు నాకో పెద్ద అనుమానం. ఆఎత్తులమీద గుద్దితే నాచెయ్యి దెబ్బ తింటుందేమో అన్నంత బలంగా వుండే మంజుల నాజూకుదనాన్ని ప్రదర్శిస్తోందిప్పుడు! దోసకాయిలా వుండే మనిషి వెన్నముద్దలా తయారైపోతోంది రానురాను!!

ఎల్. చంద్రమౌళి-విశాఖ

దేవుడే గెలిచాడు చిత్రానికి ఎడిటర్ జగదీష్ అయితే గోపాలరావు అని వ్రాశారేమిటి?

జగదీష్ కాస్త బొజ్జున్నా కడుమంచి వాడు. తప్పుల్ని ఒప్పులుగా భావించగల కల్చరున్నవాడు. పాపం, ఆయన నన్నడగలేదింతవరకూ!

కువైట్‌లో స్త్రీలు కారునడిపితే జైలు శిక్షట! లైసెన్సు యివ్వరట! ఎందువల్లో చెప్పగలరా!

పక్కసీట్లో వాణ్ణి ఫర్లాంగు కొకణ్ణి మార్చేస్తారేమోనెరజాణలు! ఏమినిష్టరో దెబ్బతిని వుంటాడు! వేరే కారణం వుండదు!

ఫ్రాన్సులో ప్రజలు భవనాల్ని ఒదిలిపెట్టి కొండల్లో గుహల్లో కాపురాలు చేసేస్తున్నారట. కారణం?

పోలీసుల బెడదా, పక్కింటి కిటికీ లోంచి పొంచి పొంచి చూస్తూ పారవశ్యం చెందే పడుచుల బెడదావుండదు! హాయి! ఓ రోజు నాకోసుందరి పసందైన ఆతిధ్య మిచ్చింది. అదయిన తర్వాత కావలసింది స్టార్టయింది. ఎందుకో నా చూపు ప్రక్కంటి కిటికీమీదకు పోయింది. ఒక ప్రౌఢ వయస్కురాలు కళ్ళప్పగించి గుడ్లగూబలా చూస్తోంది పారవశ్యంగా! అంతే! మూసేశాను ఆ కిటికీ! వారం రోజులు పోయాక ఓరోజున ఆవిడ ఆతిధ్యం కూడా పొందక తప్పలేదు! ఏదో శ్రమపడ్డాననుకోండి నావల్ల కాదని పించినా!!

జమున లాంటి సుందరి చిత్రసీమ మంచి విరమించడం మీకు బాధ అనిపించ లేదా?

నాకు తగ్గ సుందరులు నాకున్నారు. అంతటి సుందరిని గురించి బాధపడీ ఆలోచించీ ఏంలాభం! లేనిపోనివి తలకు చుట్టుకోను నేను. 'బూమ్' లో వున్నప్పుడు అందల మెక్కించిన వాళ్ళెవరైనా వున్నారుగనుకనా నన్ను!

ఒకప్పుడు ఆడదాన్ని ముఖంలోకి చూసేవాణ్ణి. తర్వాత మీరన్నట్టు ఎత్తుపల్లాల్లోకి



సాధారణంగా పిటపిటలాడిపోయే బలమైన పిల్లను కోరుకోని మగవాడుండడు. అయితే వచ్చిన చిక్కల్లా కొంతమందికి దొరికిన తర్వాత ఏం చెయ్యగలమన్నదే. లేవగలిగేంతవరకూ ఆ తలకాయ అక్కడపారేసి పడుకోవడం, అప్పటికీ నిలబడలేకపోతే రెండుగ్లాసులూ ఓబుడ్డీ తెప్పించుకోవడం సినిమాపురుషుల్లో కొంతమందికి అలవాటే. "ఇంటిని దిద్దినయిల్లాలు"లో అంతంత శకుంతల సౌష్టవాలు అడవి కాంచిన వెన్నెల అయిపోతాయో బాలాజీపుంజుకోగలడో చూస్తాం మనం!

చూడ్డం మొదలు పెట్టాను. కొన్నాళ్ళు పోతే ఏంజరుగుతుందంటారు?

ఏమీ జరగదు—కిందా వెనకా చూసి చూసి ఎక్కిన బస్సుదిగిపోయి యింటి కెళ్ళి డ్రెస్ మార్చుకుని మళ్ళీ బయలుదేరతారు. ఆతర్వాత ఎప్పటికీ అంతే! మరి పనికిరారు! నూరితేసే పడును కత్తున్నదానికి! మూలపారేసి చూస్తూ కూర్చుంటే తుప్పుపట్టి పోతుంది!!

విద్యావతులైన యువతులే యీ మధ్య మరీచెడిపోతున్నారు. కామెంట్ ప్లీజ్?

మనం రెండువందల సంవత్సరాల పరప్రభుత్వ బానిసలం. మన ఆడవాళ్ళు అనాదిగా బానిసలు. వాళ్ళకీ కోరిక లుంటాయి. వాళ్ళకీ ఏవేవో కావాలి అన్నది మరచిపోయి వంటింట్లో పారేసి వండిపెట్టే మృగాలుగాచూశాం. ఇప్పుడు వాళ్ళరోజు వచ్చింది. పత్యాని కొచ్చిన రోగిలా 'దొరికిందల్లా నోట్లో పెట్టేసుకుంటారు'! తప్పేమిట్ట?!

సినీహెరాల్డ్ మరెవర్నీ కాదుగాని శ్రీనివాస్‌ను దెబ్బతీసిందంటాను. ఏమంటారు?

మద్రాసులోని ప్రబుద్ధులకు ఒక్క ఆంధ్రపత్రిక మాత్రమే వస్తుంది. తాముచూసేదే దినపత్రిక వాళ్ళ దృష్టిలో. ఆ భావం వున్నంతవరకూ ఏహెరాల్డూ దెబ్బతియ్యలేదు శ్రీనివాస్‌ను. పైగా అతనికి అక్కినేని సపోర్టుంది! అంత తేలిగ్గా భావించకండి!!

పెమ్మరాజు రామకృష్ణ-ఉండి

ప్రతీ చిత్రంలోనూ శోభన్‌బాబు హీరోయిన్ను క్రిందఎత్తులు మరింతగా కనిపించేలా ఎత్తుకుంటాడెందుకు?

ఆ ఎత్తుల్ని మరింత ఎత్తుగా కనిపించేలా ఎత్తుకోమని ప్రొడ్యూసరు గోల పెడతాడు డబ్బులకోసం. అసలు బరువెంతో చూద్దామన్న తపనా అహంకారం సహజంగా వుంటుంది మగాడికి! శోభన్ నిజంగా మగాడు!!

తమ్మారెడ్డి కృష్ణమూర్తి చిత్రాల్లో కర్రస్టంటు, రాజేశ్వరరావు మ్యూజిక్‌లో వీణపాట, దాసరిచిత్రాల్లో నెగిటివ్ చూపించడం కామన్! చెప్పిందే చెబుతారావీళ్ళు? యింక మారరా?!

అలాగే నన్నూ అన్నారు పుల్లయ్యగారు "నీ పత్రికలో ఎత్తులూ పల్లాలూ తప్ప యింకేమీ వుండవా"అని! ఏంచెబుతాం-ఎవరి అలవాటు వాళ్ళది! రాజేశ్వరరావు గారు మ్యూజిక్ డైరెక్షన్ చేసివచ్చిన రోజున పెళ్ళాం వేరేగదిలో పడుకుంటుందట - రెండు చేతులూ ఎత్తిఎత్తి మొత్తేస్తాడేమో అన్నభయంతో!!

లక్షలతో ఒక చెత్తచిత్రాన్ని చుట్టేసేకంటె ఆడబ్బుతో ఒక యిండస్ట్రీ పెడితే ఎంతమందికి ఉపాధికల్పించవచ్చును చెప్పండి?

ఇండస్ట్రీ పెడితే కార్మికు లొస్తారు తప్పితే సునీతలూ సుకుమారిలూ శుభప్రదలూ ఎక్కణ్ణుంచి వస్తారు? ఈ రోజుల్లో బిజినెస్ చేస్తే రావాలనుకునేది రూపాయలుకాదు. బుద్బుదప్రాయమైన యీ జీవితంలో అర్జంటుగా ఏది పొందాలో అది!! డబ్బు యీవేళ వుంటుంది. రేపు పోతుంది! సుఖం ఎక్కణ్ణుంచి వస్తుంది!!

చందు—ఎలమంచిలి

కాగడాశర్మకీ కామేశ్వరశర్మకీ తేడా?

మొదటిది బ్లౌజు. రెండోది బాడీ! ఇంకా వుంటాయికొన్ని—"దొంగనాకొడకా మళ్ళీ ఎప్పుడొస్తావురా?" అన్న సుతిమెత్తని తిట్లు! ఎవరియిష్టం వచ్చినట్టు వాళ్లుపిల్చుకుంటారు ఎక్కడెక్కడో దాచేసుకుని!!

కాగడా పదహారు లూజు పేజీలు. ఒక రూపాయి! రెండు రూపాయల పత్రికల్లో ఎన్నిపేజీలు? ఎన్ని బొమ్మలు? ఎంత చక్కని ప్రింటింగ్? సమాధానం చెబుతారా?

మీలో ఒక ఉద్రిక్తతా రసికతా పుట్టాలంటే వాటిని బొమ్మ కొంతవరకే యిస్తుంది. వర్ణన అన్నది మొత్తంగా ముంచేస్తుంది. నా రాతలు చదివి అబొమ్మలుదగ్గర పెట్టుకోండి. చూడండి కిక్! మీకు ఏది కావాలో అది దొరికే చోటికే మీరు పోతారు. అది రూపాయా వందా వెయ్యా అన్న ప్రశ్నవుండదు! ఉప్పూ కారం కావలసిన మగాడు ఛస్తే సవేరాకి పోడు —పామ్‌గ్రోవ్‌కి పోతాడేతప్ప ఒక్కనాగేశ్వరరావు మినహా!!

నిజ జీవితంలో రొమేన్స్‌కూ సినిమాల్లో రొమేన్సుకూ తేడా?

నిజ జీవితంలో రొమేన్స్‌లో అసల్ది గునపంలా లేచినిలబడి ఉక్కిరి బిక్కిరి చేసేస్తుంది! సినిమాల్లో రొమేన్స్ 'యింతేగా -మామూలేగా' - అన్నట్టూ తోచనప్పుడు కాఫీ హోటలుకు వెళ్ళి కాఫీ తాగినట్టూ జరిగిపోతుంది! అక్కడికీ యిరుకులో పట్టవాళ్ళు లేక పోలేదు ఆఎత్తులూ బరువులూ చూసి చూసి!

ఎడిటర్సు మెయిల్

వాణిశ్రీకీ విజయనిర్మలకూ గొడవల్లో దేవదాసు గురించి కించపరచినప్పుడు మీ వాణిశ్రీని సమర్ధించి కృష్ణకూ విజయనిర్మలకూ "శతృపక్షం" అయారు గదా! మరి యిప్పుడు వాణిశ్రీకి మీమీద అభిమానమున్నట్టు కనిపించడంలేదే మీ రాతలుచూస్తుంటే!? పైగా కృష్ణ విజయ నిర్మలల్ని మీరువదిలిపెట్టలేదు! అభిమాని స్తూనే వున్నారు. చిత్రంగాలేదూ?!

వాణిశ్రీ చాలా మంచిపిల్ల. నారాతలు ఏ స్వార్ధాన్నీ అభిమానాన్నీ 'కోరి రాసేవికావు. మొన్న నాఫ్రెండ్స్ కొందరు ఆమెవున్న సెట్‌కి వెడితే నాపేరు చెబితే ఎంతో గౌరవించింది. వాళ్ళొచ్చి నాకు చెబితే ఆనందించాను. ఆమె బావగారు మాత్రం ఆమె లౌ ఎఫైర్'ను గురించి నేను రాసిన తర్వాత, చూసికూడా చూడనట్టు పోతు న్నారు! అది అయన ఘనత! కృష్ణా విజయనిర్మలా ఎప్పుడూ స్వార్ధరహి తంగానే నన్ను చూశారు. నేనూ అంతే! దీన్నిబట్టి మీరే వూహించుకో వచ్చు ఎవరేమిటన్నది!!

బాలచందర్ ఎంతసేపూ ఎన్ని చిత్రాలు తీసినా అయిదుగురు అందగత్తెలూ ఒక అబ్బాయీ, లేక అయిదుగురు అబ్బా యిలూ ఒక అందగత్తె! యివేనా? ఛీ-ఛీ యింకా ప్రయోజనాత్మకాలూ ప్రయోగా త్మకాలూ అంటాడేమిటండి లెక్చర్లలో?

వినగలిగిన ఓపికున్న చవటలున్న ప్పుడు కూసేగాడిదఎంతైగా కూస్తుంది! పబ్లికు అనేది లేకుండా కేవలం 'సెక్సు'తో తీసేస్తున్నాడుసినిమాలు. చూసేస్తు న్నారుమనవాళ్ళు. ప్రయోజనం అన్నది ఒక్క బాలచందర్ కే!

నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. నిజానికి బాగుటుంటుంది. కాని ఆమె పొడుగ్గా అందంగా ఆరడుగుల ఎత్తు వుంటుంది. నేను అయిదడుగుల ఎత్తు టాను. ఆమె మరొకణ్ణి ప్రేమించింది. అతడూ నాహైటే. నిజానికి నేను అతగాడి కంటె అందంగా నాగేశ్వరరావులా వుం టాను. అమెను సొంతంచేసుకోవడానికి మీ సలహా!

ఆమె ఎత్తు చెప్పారు. కానివయస్సు చెప్పలేదుమీరు. పైగా నాగేశ్వరరావులా వుంటానన్నారు! దానిఅర్ధం? మీవయస్సు అటూయిటూగా యాభై ఏళ్ళనా! బుద్ధుందా లేదా-యీ వయస్సులో ప్రేమఒకటా మీకు! హైటెంత అన్నది ప్రశ్నకాదు- ఆపిల్లకి వయస్సెంత అన్నది ముఖ్య మైవుంటుంది! కాగా మీకంటె కుర్రాడు గనుకనే అతగాణ్ణి ప్రేమించివుంటుంది! నాగేశ్వరరావుని ప్రేమించేవాళ్లులేరా అని మీరు అడగవచ్చు! డబ్బుంటే గౌండర్



ఎమర్జన్సీ వచ్చాక పోలీసువాళ్ళ భయంతో యిలాంటి అందమైన దృశ్యాలు కరువై పోయాయి ఆంధ్రదేశపు నగరాలకు చెందిన కొన్ని పేటల్లో. సాయంత్రం ఐదు అయాప్ప టికి యింతకంటె గొప్పగా అలంకరించుకుని అరుగులమీద నిలబడేవారు సెలక్షనన్నది దారేపోయే రసికులకు ఒదిలేసి. పి. ఎ. పి, వారి 'అత్తవారిల్లు' లో అల్లుడికి అలాంటి షుట్టమేదైనా ఎదురైందా అనిపిస్తోంది యీఅందగత్తెల క్యూ చూస్తుంటే!

చెట్టియార్లనీ నాటుకోటు చెట్టియార్లనీ ప్రేమించే వాళ్ళుకూడా ఎందరో వున్నారు!!

చందు—ఎలమంచిలి

ఆడదాని నోట్లో నువ్వుగింజ దాగదం టారు. మరి మగవాడి నోట్లో!

ఏదైనావాదగలడు స్మశానానికివెళ్ళేంత వరకూ! అమలాపురంలో వారం భోజ నాలుచేసి చదువుకునేవాణ్ణి నేను ఒక ప్పుడు. ఓరోజున ఓ ఆఫీసరుగారింట్లో భోజనం. నాకునేను మగాణ్ణో కాదో తెలియని రోజులవి. ఇప్పుడాలోచిస్తే ఆపిల్ల—పచ్చిపడుచుపిల్ల — సంతృ ప్తిగాభోజనంపెట్టి ప్రేమగా చేరదీసి లాలించి ఏవేవో నేర్పింది నాకు! అలాంటిఘట్టం అది నాకుమొదటిసారి. ఎంతో 'యిది' అయిపోయాను. అలా కొన్నాళ్ళు సాగింది, ఒకనాడు నన్ను 'వారం' లేదుపొమ్మంది మరో 'వారం' కుర్రాణ్ణి చేర్చుకుని! తర్వాతనేను అమలాపురం వదిలే శానుగాని ఆ రహస్యం యిప్పటికీ నాలోనేవుంది! ఎవరన్నది పేరు చెప్పలేదుగా! ఇప్పుడు నేనెవరన్నది వాళ్ళకి సుతరామా తెలి యదు!! ఆ ఆడది యిప్పటికీ డబ్బులేని పడుచు కుర్రాళ్ళకి వారం భోజనాలు పెడుతూనే వుంది! పుణ్యాత్మురాలు!

మనిషి చస్తూ బ్రతకవలసిన అవసరం ఎప్పుడొస్తుంది?

ఉపకారాలుపొందినవాళ్ళూ ప్రయోజ నాలుసాధించుకున్నవాళ్ళూ యిలాటి వాళ్ళెందరో తమ దారిని తాము బాగు పడిపోయి మన్ని ఉపేక్ష చేసినప్పుడూ మీదుమిక్కిలి అవమానపరచినప్పుడూ! ధైర్యంగా బ్రతికితే మనిషి ఎప్పటికీ చావడు. బ్రతికి సాధిస్తాడు! ఆదే నాలైఫ్!!

జయప్రద మీద బాలచందర్ పెద్ద పెద్ద విసుర్లు విసిరాడు. జయప్రదను బుద్ధి వచ్చిందా?

బుద్ధి పరిశ్రమకు రావాలి. తార బాధ్యత వుండదు. తార పెరిగినకొద్దీ బాల చందర్‌లూ పెరుగుతారు. బాలచందర్‌కు బుద్ధుంటే అతడు తీసిన గొప్ప పిక్చ ర్లేమిటి చెప్పండి! అంతా సెక్సేకదా! ఆ సెక్సు జయప్రదలోనే వుందా!— బోగ్‌రోడ్డు వున్న విజయలక్ష్మిలో లేదా? సెక్స్‌మీద సినిమాతీసి తద్వారా సక్సెస్ అయి అదంతా నాభిక్ష అని ఎవడైనా అంటే పనిమనిషి కూడా ఎదురు తిరుగుతుంది 'నా కొడకా' అని! బాలచందర్ విసుర్లు నిర్మాత రాఘవ యింటూతోకొట్టిపారేసినప్పుడేవచ్చాయి రఫీమని!!

అంతటి అందగత్తె కాంచన ఏమైనట్టు? యింక భవిష్యత్తు లేనట్టేనా?

భవిష్యత్తు అన్నది మనిషి తనకుతానుగా సృష్టించుకోవాలి. కాంచనకు, నాకు తెలిసినంతవరకూ చదువుంది. కాని ఆ కల్చరు లేదు. నిజానికీనాటి ఏ తారా కాంచన పెర్సనాలిటీకి సరికాదు. కాని ఆమె ఓడిపోయింది! అందుకు కారణం ఓ 'గిరి' గీసుకుని ఆ'గిరి' లోనే బ్రతికింది ఏనాడూ! పరిధి మని షిని పరాభవిస్తుంది!!

సహజ కవి మల్లెమాల సుందరరామిరెడ్డి చిత్రాల్లో ఒక్కటికూడా హిట్ కాకపోవ డానికి కారణం?

ఆయన సహజకవి. ఆశుకవి. మధుర కవికూడా. ఆయన సినిమాలు హిట్ కాకపోవడానికి కారణం యిప్పుడు చెప్పను. ఆయనే ఎప్పుడైనా నన్నడిగే రోజువస్తే ఓగంట నాకుటైమ్‌యిస్తే నిగ్రహంతో వింటే అప్పుడు చెబు తాను. ఉచిత సలహాలిచ్చి చివాట్లు తిన డం నాకిష్టంలేదు!!

అల్లురామలింగయ్యా వున్న సినిమాల్లో రాజు బాబు తేలిపోతున్నాడు. కారణం!

రాజుబాబు మహానటుడు! ధానధర్మాల్లో పడి 'మనిషిరోడ్డునపడ్డాడు' తీసి రామ లింగయ్యకు ఓఛాన్సు యిచ్చాడు!

'ఆదిమానవులు' చూశారా? కనకదుర్గ మొహళ్ళు మన మొహంముందు పారేసి నవ్వుతుంటే మీకెలా అనిపించింది?

కనకదుర్గ సంపూర్ణసుందరి, మొదళ్లూ చివళ్ళూ అన్న చర్చ అనవసరం. రాగా పోగా నేను ఆమె నటించిన సినిమాలు చూడ్డం మానేశాను. అభి మానమన్నది 'వన్‌వే ట్రాఫిక్' కాకూ డదుగామరి! కాని ఆమె యీనాటి ప్రఖ్యాత మళయాళ తార! ఆమెముందు నేను 'లిల్లీపుట్'ని! ఆమెకెందుకో నమ్మకంఏర్పడలేదు నాటేలంటుమీద! భరించాలి యిలాటివి!

పసిడి పరువాలమీద పైట నిలబడదు అం టూవుంటారు మీరు. మరి నిలబడేదిఏది?

చూపు! అది నిలబడితే పైట అడ్డు రాదు. పరువాలు మరింత బిగుసుకు పోతాయి గట్టిగా గట్టిగట్టిగా. ఆ తర్వాత ఒకరకం సలుపు ప్రారంభ మౌతుంది! అది ప్రారంభమయాక, మళ్ళీ మీరు తట సపడితే అది అంతే! చీటీ రాసిచ్చి ఫలానా బస్‌స్టాండులో నిలబడు నేనొచ్చి పికప్ చేసుకుం టాను అంటే నిలబడి ఎదురుచూస్తుంది మర్నాడు! ఆ తర్వాత నిలబడేదో నిలబెట్టగలిగేదో అది మీ వంతు!!

ప్రేమ స్వార్ధాన్ని కోరుతుందా? త్యాగాన్ని కోరుతుందా?

పక్కలో కలియనిది ప్రేమకాదు. ప్రేమ పక్కమీద సఫలత పొందాలి. త్యాగం అన్నది గత్యంతరంలేని పరి స్థితి. చేతగాని అచేతన స్థితి! దానికి త్యాగం అనిపేరు పెట్టడం సహించ లేను నేను! 'ప్రేమఅన్నది ప్రేమతో కలిసి, బాత్‌రూమ్‌లోంచి ప్రవహిం చాలి! అదే ప్రేమ! మిగతాది ఆత్మ ద్రోహం! చేతకావి తనం!!

నిప్పు రవ్వలు


(9 వ పేజీ తరువాయి)

కాని దాసరి మరోమాట కూడా అన్నారు. "అది బాలచందర్ తీసిన చిత్రం. దాన్ని నేను తియ్యాలంటే ఆ ఖర్చు అలాగేజరగాలి. కాని తొలిసెట్ తర్వాత రాఘవ 'కాస్టు మినిమైజ్' చెయ్యడంలో పడిపోతే — ఆతర్వాత నేనేమైపోతాను? ఒకభాషలో ఒకగొప్ప దర్శకుడు తీసిన చిత్రాన్ని నేను మన భాషలో తియ్యాలంటే 'ఆ కాస్ట్ అఫ్ ప్రొడక్షన్' వుండాలా, అక్కర్లేదా?' —విన్నాడు కాగడాశర్మ.!

దీనికి జవాబు చెప్పవలసిందిప్పుడు శ్రీరాఘవ!

శ్రీ రాఘవను గురించి శ్రీ దాసరి చాలా సభ్యతగా చక్కగా మాట్లాడాడు మంచిసరళిలో. కాని, "దీని అంతు చూడనా! దీనిసంగతి తేల్చుకోనా?" అని ఆవేశపడుతున్నాడు ఎవర్నిగురించో కాగడాశర్మ అక్కడికి (ఆ చిత్రప్రారంభోత్సవానికి) వెళ్ళేసరికి. యిదిఅసలుకథ. ఆకొత్త చిత్రంలో నటించడానికి ఒప్పుకుని పద్మప్రియ నాలుగుమాసాల ముందే పదిహేనుకాల్‌షీట్లు ఇచ్చిందట! చివరి నిమిషంలో—అంటే ముహూర్తానికి ముందురోజు రాత్రి "నావల్ల కాదు" అందట! గత్యంతరంలేని దాసరి వెంటనే శ్రీవిద్యను కలుసుకుంటే తను వున్న మహాబిజీలో కూడా దాసరికోసం కాల్‌షీట్లు యిచ్చి (మరొక నిర్మాతవి కేన్సిల్ చేయించి) ఒప్పుకుందట. శ్రీవిద్య అక్కడేవుంది.

బాలచందర్ జయప్రదను ఏం చెయ్యగలిగాడట దాసరి ప్రద్మప్రియను ఏమైనా చెయ్యడానికి?—'యిది లూజ్



మగవాడికి లాగే ఆడదానికి కూడా కోరికలుంటాయి. కాని భయం కూడా అంతకు పదింతలు జతపడుతుందప్పుడప్పుడు. భయపడుతోంది కదా అని ఒదిలేస్తే అతగాడికే కాదు ఆ అమ్మాయికి కూడా ఆశాభంగమే. తొలిసారి చెత్తభయంతో ఛాన్సు పోగొట్టుకున్న ఆడది రెండోసారి సునాయాసంగానే లొంగిపోతుంది సగంభాగం వెనక్కి ఒంగిపోయి తక్కిన సగంతో ముందుకు తోసేస్తూ! పి. ఎ. సి. వారి 'అత్తవారిల్లు'లో చూడచ్చు యీఘట్టం తర్వాత పైపు నీళ్ళు ఎంతసేపు బయటకు వస్తాయో!!

టాక్' అన్నవాళ్ళు కూడా లేకపోలేదు అక్కడ!!

పద్మప్రియ ఎవరో నిజానికి తెలుగు ప్రేక్షకులకు యిప్పటికీ సరిగా తెలియదు. వెళ్ళిన చిత్రం "మంచికిమరో పేరు" ఫ్లాప్ అయింది! ఏంచూసుకుని యెన్ని చిత్రాలుండి ఆమెకింత భరోసా!?


పోతే పద్మప్రియ ఎవరు? ఎన్ని చిత్రాలున్నాయన్నదికాదు ప్రశ్న. సడన్‌గా పైకొచ్చేసి దాసర్నిధిక్కరించగలిగిన శక్తి ఎక్కణ్ణుంచి ఏర్పడిందామెకు అన్నదే!

శ్రీవిద్యను తొలిసారిగా ప్రేక్షకులు రాఘవనిర్మించిన 'తాత-మనవడు'లోనే చూశారు. తర్వాత పెరిగిపోయి వుండచ్చు.! ఆమె దాసరికి కృతజ్ఞురాలుగా యిప్పుడు నిలబడింది. పద్మప్రియలేని లోటునూ దాసరికి ఏర్పడ్డఅవమానాన్నీ కాపాడింది! హేట్సాఫ్!

వెనక 'ఏకలవ్య' చిత్రంలో నటించడానికి ఒప్పుకుని చివరికి నిరాకరించిన శోభన్‌బాబును ఉద్దేశించి దాసరి "పదిమంది హీరోలను సృష్టిస్తాను" అని పదిమందిలో అన్నట్టుగా కాగడాలో ఒక రిపోర్టు పడింది! "నేను అలా ఎవర్ని గురించీ అనేవాణ్ణి కాను" అన్న ఆనాటి దాసరి యీనాడు" దీని సంగతి తేల్చుకుంటాను"అని (పద్మప్రియను గురించి) ఎలా అనగలిగారు? ఇది ఎవరి రిపోర్టూకాదు—కాగడాశర్మదగ్గరవుండి విన్నాడు!—నిజం చెప్పాలంటే యీ పరిశ్రమలో ఎవరి సంగతీ ఎవరూ తేల్చుకోలేరు? అదిగుర్తించాలి శ్రీదాసరి. మగవాడు ఎంత గొప్పవాడైనా యీరోజుల్లో ఆడదానిదే పైచెయ్యి! ముఖ్యంగా ఫిలింపరిశ్రమలో!!

దాసరి మేధావి. మంచి దర్శకుడు. వెరైటీ సృష్టించడంలో ఉపజ్ఞ వున్నవాడు. కాని శోభన్‌బాబును గురించి ఆరోజు ఛాలంజ్‌చెయ్యలేదన్నాడు. కాని యీరోజున నలుగుర్లో ఛాలంజ్ చేశాడుబాధగా పద్మప్రియను గురించి! పద్మప్రియ ఎవరో — ఏభాషదో కాగడాశర్మకి తెలియదు! ఇంతవరకూ ఆమెను పర్సనల్‌గా కూడా చూడలేదు. "అనువుగాని వేళ అధికుల మనరాదు" అన్న విషయంకూడా తెలియదా శ్రీదాసరికి? ఆయన పురోగమనాన్ని కోరే వాళ్ళు ఆయనఆవేశాన్నికూడా అదుపులో పెట్టాలి. లేకపోతే అంతే! చక్కని దర్శకుడు మనకు దక్కడు!

(వచ్చే సంచికలో దాసరిమీద పద్మప్రియ రాఘవ శ్రీవిద్యల అభిప్రాయాలు చదవండి—ఎడిటర్)



డబ్బుకోసం కాకుండా సుఖం కావాలని కోరుకునే ఏ ఎక్స్‌పీరియన్స్‌డ్ ప్రౌఢ అయినా సహజంగా యిలాటి కుర్రాణ్ణి పట్టుకు పోతుంది పక్కపావనం చేసుకుందుకు. ఈ ఘట్టమేదో చిత్రంగానేవుంది. పునర్యౌవనం పిటపిటలాడుతున్న ఆవిడను అతగాడు లాక్కుంటున్నాడే తప్ప ఆవైపునుంచి ఆసక్తి ఏమాత్రం కనిపించడంలేదు. ఆయువకుడి శక్తిసామర్థ్యాలను యిదివరకే గ్రహించిందోయేమో పి.ఎ.పి.వారి 'అత్తవారిల్లు'లో తెలుస్తుంది!

సినిమ్రదీలు

—ప్రేమ్‌చంద్

వెలుగూ వెన్నెలా గోదావరిలా ఒ కాలం వుండవు జీవితాలు. స్టార్‌డమ్ అన్నది పైత్యపు జ్వరంలాంటిది. ఆ సంధి స్థితిలో పెటపెటా పెనంలా పేగిపోతూ వుంటారు. అపైత్యం దిగాక కాని క్రిందికి రాదు చూపు!

* * *

తూర్పు పడమరలో శ్రీవిద్య ధరించిన పాత్ర కళాభారతి జమున ఒప్పించగలదు. కాని శ్రీవిద్య శివరంజనిగా గుండెల్లో నిలిచి పోయింది. ఆర్టిస్టుల ప్రభకు పట్టం కట్టేవి పాత్రలే. ఆర్టిస్టువల్ల పాత్రకు వన్నె రాదు. పాత్రవల్లనే ఆర్టిస్టు పైకిపోతాడు.

* * *

నీడలేని ఆడది ద్వారా వెలుగులోకి వచ్చి కొన్నాళ్ళు చీకట్లోకి పోయిన నరసింహరాజును ఉక్కిరి బిక్కిరి చేసిం 'తూర్పు పడమర'. కమలాహసన్ అం పోయాడు తెలుగు వాళ్ళకి. తొలి చిత్రం మిజరబుల్‌గా ఫెయిల్ అయినా రంగనాధ్ నిలదొక్కుకున్నాడు. దీపతో కలిసి గుబగుబలాడించాడు రస హృదయాలను. లేత కొబ్బరి ముక్కలా వుంది దీప.

* * *

లైమ్ లైట్‌లో వున్నప్పుడు అందరూ చేరతారు. మీరు 'సావిత్రిలా నటిస్తున్నారం'టే వాణిశ్రీ పొంగిపోయేది. ఇప్పుడనండి చూద్దాం.... నేను వాణిశ్రీలాగే నటిస్తాను అనేస్తుంది! అదే లైమ్‌లైట్ "నా డైరీ పోయి అయిదేళ్ళు దాటింది అన్నాడు హరనాధ్! "మా ఆవిడ పోయినప్పట్నుంచీ నాకు బేడ్ పీరియడ్"అంటున్నాడు రాజనాల!

స్పెషల్ న్యూస్

(4 వ పేజీ తరువాయి)

చెప్పి. నాగమ్మకు మళ్ళీ ఆశలు చిగురించాయి.

* * *

పెద్ద యింపాలా కార్లో వెళ్ళిపోతోంది. నిర్మాతలు గుమ్మంలో పడి గాపులు పడి వుంటున్నారు. లక్షలాది బ్లాక్‌మనీ వైట్‌మనీ వచ్చేస్తోంది. టూరిస్టు బస్సులు ప్రతిరోజూ తన గుమ్మంలో నిలబడుతున్నాయి. వేలాది ఫాన్స్ గేట్లో గంటల తరబడి నిం టున్నారు తనను చూడ్డంకోసం...ప్రభుత్వం తన చిత్రాలకి ఎవార్డులు యిచ్చేస్తోంది. వరసగా సన్మానాలు.... సొసైటీ ఆహ్వానాలు ఒకటేమిటి? !

ఇంపాలా స్పీడుగా దూసుకుపోతోంది ఏరోడ్రమ్‌కి....

హోటల్ గదిలో చెట్టియార్ బెడ్ మీద నుంచి ధభామని క్రిందకుదొర్లింది నాగమ్మ నాగమ్మ నాగమ్మగానే వుండిపోయింది! జయవాణి కాలేదు! ఆ పేరు మాత్రమే మిగిలింది! తారమరెప్పుడౌతుందో!!

ఝూమ్మని వెళ్ళిపోతున్న యింపాలా కారుకి సడన్‌గా అడ్డం తిరిగిందో బస్సు. 'ఆ షాక్‌కి కిందపడ్డాను బెడ్‌మీద నుంచి' అన్న యదార్థం మనసులో మెదిలినప్పుడల్లా "వెధవ పరిశ్రమ" ను తిట్టుకుంటూనే వుంటుంది!

ఎడిటోరియల్

ఆంధ్ర ప్రభుత్వానికి కొన్ని సలహాలు

ఆర్థిక శాఖామాత్యులు శ్రీ రంగారెడ్డి మద్రాసు తెలుగు ఫిలిం ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ తెలుగు దేశంలో ఫిలిం పరిశ్రమాభివృద్ధికి తగు సూచనలూ సలహాలూ యివ్వమన్నారు. ప్రెస్ క్లబ్ సూచనలను శ్రీ రంగారెడ్డిగారు ప్రత్యేకంగా తెలుసుకుంటారు. యీలోగా కాగడా తన అభిప్రాయాల్ని యిక్కడ వెల్లడిస్తోంది.

లక్ష రూపాయల సబ్సిడీవల్ల కళకు ద్రోహం జరుగుతోంది. అతి తక్కువ ఖర్చులో చౌకబారు చిత్రాలు చుట్టేసి ఆ లక్షను లాభంగా మిగుల్చుకుంటున్నారు అనేకమంది. ఈ పరిస్థితి మారాలి. కథ, కథనం, ట్రీట్‌మెంటూ వగైరా అన్నీ విన్నతర్వాత ఆ చిత్రానికి సబ్సిడీ అన్నది ప్రకటించాలి. చెప్పిన ప్రకారం తియ్యని చిత్రానికి సబ్సిడీ రద్దుచెయ్యాలి. ఇందుకొక "కల్చరల్ కమిటీ" లాటిది ఎంతయినా అవసరం. హైదరాబాదులో యిప్పుడున్న స్టూడియోలు చాలు. స్టూడియోలమీదనే ఆధారపడి సినిమాలు తీసే రోజులు పోయాయిప్పుడు. అవుట్‌డోర్ టెక్నిక్ చాలాముందుకు పరుగెడుతోంది. కాగా స్టూడియోల సహాయ పథకాన్ని యింక నిలుపుచేసి, లేబరేటరీ రీరికార్డింగ్ ముడిఫిలిం వ్యవస్థల్ని ఆకర్షించడంవంటివి సాధించాలి. కొత్త నటీనటులతో తియ్యబడే చిత్రాలకు టాక్స్ ఎగ్జెంప్షన్‌రూపంగానో మరోరూపంగానో మరికాస్త సదుపాయం ఏర్పాటు చెయ్యాలి నిర్మాతలకు. థియేటర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయి సక్సెస్‌ఫుల్ నిర్మాతకూడా నానా అగచాట్లూ పడుతున్నాడు. కాగా థియేటర్లను 'కంట్రోల్' చేసే విధానాల్ని అమలు జరపాలి. హీరోల మెప్పుకోసం ఎదురిచ్చి వందరోజులు ఆడించుకునే చిత్రాల్ని గర్హించాలి. వందరోజులు పనిగట్టుకుని లాగించే చిత్రాలవల్ల రిలీజ్‌కు రెడీగావున్న చిత్రాలు డబ్బాల్లోనే మూలగవలసి వస్తోంది థియేటర్లు 'బ్లాక్' కావడంవల్ల, థియేటర్లద్వారా డిస్ట్రిబ్యూటర్లవల్లా జరిగే 'బ్లాక్' వ్యాపారాన్ని అదుపులో పెట్టాలి. అప్పుడే 'నిజాయితీ'గా రావలసినడబ్బు నిర్మాతలకు దక్కుతుంది. బ్లాక్‌మని తీసుకోవడంలో టాక్సు వాళ్ళకి దొరికిపోయిన వ్యక్తుల్ని ప్రభుత్వం దూరంగా వుంచాలి. అప్పుడే ప్రభుత్వానికి ఒక 'మొరాలిటీ' వుందన్నది గ్రహిస్తారు ప్రజలు. బ్లాక్‌మనీ విషయంలో ఎవర్ని ప్రభుత్వం 'క్రిమినల్స్'గా నిరూపిస్తోందో అడుగడుగునా వారి సరసనే మసలడం వార్నిఅందలా లెక్కించడం ఎంతవరకూ నీతి? అన్నది ఆలోచించాలి ప్రభుత్వం. ఏవో మామూలు సాధారణ చిత్రాలకుగాక సీతారామరాజు బొబ్బిలియుద్ధం వంటి జాతిని ఉత్తేజపరిచే చిత్రాలకు మాత్రమే టాక్సు ఎగ్జెంప్షన్స్ యివ్వాలి. అప్పుడే చక్కని చారిత్ర్యకాలూ విభిన్న గాథలూ తెరకెక్కుతాయి. ఎవార్డ్స కమిటీని సంస్కరించాలి ముందు. యీ కమిటీ నిర్ణయాలమీద నమ్మకం పోయింది ప్రజల్లో. ఎటువంటి చిత్రాలు ప్రదర్శనకు అభ్యంతరకరాలౌతాయో ప్రభుత్వం ముందుగా ఒక పోలసీ ప్రకటన చెయ్యాలి. అప్పుడే తాతమ్మకలకు ఆంధ్ర ప్రభుత్వం ఉత్తమగాథ ఎవార్డు యివ్వడం, కేంద్రం కొట్టిపారెయ్యడం వంటివి అంతరిస్తాయి. "నువ్వు కొట్టినట్టే కొట్టు, నేను ఏడిచినట్టే ఏడుస్తాను అంతా నాటకమేగా" అన్నట్టు తయారౌతాయి లేకపోతే పరిస్థితులు!!



చూపులు చూసుకున్న తర్వాతా ఆకర్షణబలపడ్డతర్వాతా "రేపుసాయంత్రం బీచ్‌లో కలుసుకోవాలి"అని ఏ బస్‌స్టాండ్‌లోనో ఎవరూ చూడకుండా కావలసిన కుర్రాడు ఓచీటీ చేతిలో కుక్కేస్తే పుట్టే ఆలోచనలు ఎలావుంటాయన్నదానికి యీకళ్ళు కమ్మని కాంతి నిదర్శనం. "బీచ్‌నుంచి ఏహోటలుకో తీసుకుపోతే...." అన్న వాంఛ రగిలినప్పుడే ఆడపిల్ల ముఖం యింత అందంగా తయారౌతుంది. పి. ఎ.పి. వారి 'అత్తవారిల్లు'లో!

పరకాయప్రవేశం

(2 వ పేజీ తరువాయి)

ఎవరికి?

ఎవరికేంటి బాబయ్యా! ఇదివరకు బతికాంగా ఓపబ్లిక్ బతుకు పోలిటిక్స్‌లో. యీడు బాగున్నాడు యీడ్జి ఏటాడేద్దాం అనుకోడంలో తప్పేముంటుంది చెప్పండి—మనం పూర్వం బతికిన బతుకు అలాటిదిగదా మరి!!

అది సరేగాని....మీరూ బాలసరస్వతీ ఏమిటేమిటో చెప్పుకుంటున్నారు పాండీబజార్లో!

ఒదిలెయ్యండి—ఒదిలెయ్యండి! నేనెప్పుడో ఒదిలేశాను గొడవ. అడిగితే అడిగారుగాని పేపర్లో ఎయ్యద్దు ప్రశ్న. కొంపకి నిప్పెట్టేసినట్టే. మీమీదొట్టు!

కర్ణ కురుక్షేత్రాల్లో ఏది గెలుస్తుదంటారు మీరు?

నేనోటి అడుగుతాను. చేస్తారా బాబయ్యా?

తప్పకుండా!

అయితే మీకు మందలవాటుందిగా?

వుంది!

నాదగ్గర మందుంది. ఓరెండు గంటలు సరదాగా నాలుగుపెగ్గులు కొడుతూ కూర్చుందామా పైకిపోయి!

ఓ! తప్పకుండా! నడవండి!!

కాని నాదొక్క షరతు. అప్పుడే నడుస్తాయి నాకాళ్ళు పైకి. నరాలు బిర్రబిగుసుకుపోయాయనుకోండి భయంతో మీలేటెసు ప్రశ్నవినేసరికి! బల్లికి పురుగు దొరికిపోయినట్టపోయా!

ఏమిటి మీషరతు?

మనం మందుతాగుదాం. కాని కర్ణ గురించీ కురుక్షేత్రం గురుంచీ ఒక్కమాటకూడా ఎత్తనని ప్రోమిస్ చెయ్యండి! అప్పుడే నాకు శాంతిగా వుంటుంది మనస్సు! గుండె దడదడా కొట్టేసుకుంది ఆప్రశ్న వినేసరికి!

ఏమిటంత భయం—వెలుగులేం రావువారే!?

నాబొంద, మరీయిరోచనాలు తెప్పించకండిమరి పదేపదే ఆపేరెత్తి!—మందులోకి కావాలంటే మీరడిగింది తెప్పిస్తా. అదెవడో బలిచక్రవర్తి చెప్పినట్టు కరులా వామాషలా అశ్వంబులా అడగండి. అన్నీ ఒచ్చేస్తాయి. కాని కురుక్షేత్రం కర్ణ అంటూ నన్ను భూగర్భంలోకి తొక్కి పాతాళంలోకి పూడ్చెయ్యకండి బాబయ్యా! చచ్చి మీ కడుపున పుడతా!

ఎంత చీప్! ఎంతసిగ్గుచేటు!!

'నేరం నాదికాదు ఆకలిది' శతదినోత్సవ సభకు మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహించారు. ఆంధ్ర దేశంలో తీయబడే చిత్రాలకు కన్సెషన్ రేట్లమీద బస్సు సౌకర్యాలు అరేంజ్ చెయ్యాలి అని అభ్యర్థించారు దర్శకుడు ఎస్. డి. లాల్ ట్రాన్స్‌పోర్టు మినిష్టరైన శ్రీ హనుమయ్యను! 'ఆఫ్టారల్—అదెంత' అని హామీ యిచ్చేశారు ఆయన. మరెక్కడో మాట్లాడుతూ 'రైల్వేకన్సెషన్స్‌కూడా యివ్వగలం" అన్నారట ఆయన. మద్రాసులోని పలువురు పెద్దలు నవ్వుకున్నారు యీ వార్తవిని. ట్రాన్స్‌పోర్టు (ఆంధ్రాకు) అయితే ఆయన చేతిలో వుందిగాని రైల్వేలు కేంద్రానివికదా—సంప్రదించికదా ఏదైనా ప్రకటించాలి?—అన్న తర్జన భర్జనలు తెగసాగాయి! ఎస్. డి. లాల్ కోరిక ఎంత చీప్‌గావుందో చెప్పాలంటే—'ఆఫ్టారల్' అని హనుమయ్యగారనడంలోనే తేలిపోయింది.పదిహేనో యిరవైయో లక్షలు మంచినీళ్ళలా తగలేసి చిత్రాలు నిర్మిస్తున్న వారికి'ఆఫ్టారల్' బస్సు కన్సెషన్స్ కావాలా? ఏ రెండువేలో అయిదువేలో కలిసొస్తే అదే చాలా! అంత పొదుపరులైతే ఎక్కడా ఆడని అనేక చిత్రాలకు అయిదువేలో పదివేలో తగలేసి యీఆడంబర శతదినోత్సవాల ఖర్చులెందుకు! "నేను తాగితందనాలు తొక్కుతూ వుంటాను. నువ్వు పిల్లలకు పాలు తగ్గించి ఆదాచేసి నాకందిస్తూ వుండు" అన్నాట్ట ఓఉత్తముడైన భర్త పెళ్ళాన్ని లాలనగా బుజ్జగించి! అలావుంది ఎస్. డి. లాల్ అపసవ్యపు 'ఆఫ్టారల్' కోరిక! సిగ్గుచేటు!!

విప్పేయ్! బట్టలు విప్పేయ్! జనం కేకలు!!

కుమారి జయమాలిని భరతం, కూచిపూడి నాట్యాల్లో మంచి ప్రావీణ్యతను సంపాదించుకుంది. మద్రాసు వాణీమహల్‌లో ఆమె "అరంగేట్రా"న్ని ఎంతో మెచ్చుకున్నారు సదస్యులు. జయమాలినికి మంచి స్టార్‌వేల్యూ గ్లామరూ వున్నాయి దేశంలో. సినిమాల్లో చీప్, సెక్సీడాన్సరుగా ప్రసిద్ధి పొందడంవల్ల ఆమెలోని కళాత్మక విలువల్ని గుర్తించలేక,ఆమెచేస్తున్న శాస్త్రీయ నృత్య ప్రదర్శనాల్ని నిరసిస్తున్నారిప్పుడు ప్రజలు, ఆమె కూచిపూడి కాస్ట్యూమ్‌లో స్టేజిమీదకు రాగానే యీలలూ గోలా అల్లరీ! 'విప్పేయ్! బట్టలు విప్పేయ్' అని అరుస్తూ ప్రేక్షకులు స్టేజిమీదకు పరుగుపెడుతున్నారట! వాళ్ళడిగిన పాటలు ఆమె పాడుతూ ఆసినిమా గంతులు వెయ్యడానికి తిరస్కరిస్తే అంతేనట నిర్వాహకులపని! తిరిగి ఆమెను జాగ్రత్తగా రైలెక్కించి పంపేటప్పటికి కుక్కచావు చస్తున్నారట ప్రోగ్రాములు అరేంజ్ చేసినవాళ్ళు! ఒళ్ళంతా తెరమీద విప్పి చూపించడానికి అలవాటుపడ్డఆడది జనంలో కూడా ఆవృత్తే చేసుకోవాలిగాని సడన్‌గా మారిపోయి 'నేను కళాస్వరూన్ని అంటే పింజల సుబ్బారావుగారు మహత్తర కళాఖండం సీతాకళ్యాణం తీసినట్టే వుంటుంది! తప్పు ప్రజలదికాదు. మనం వాళ్ళని తయారుచేసిన విధానమది అన్నది గుర్తించాలి జయమాలినిలాటివాళ్ళు. ఆడపిల్ల లంగా ఎంతగా పైకిలేస్తే అన్ని చప్పట్లిప్పుడు. అదే ఏ బి. ఎన్. రెడ్డిగారి నుంచో వస్తే అదీ ఒప్పుకోరు మనవాళ్ళు! అది అంతే!!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Edtior : K. Kameswara Sarma, Phone : 442036. Publisher : DOCTOR B[illegible]

KAGADA 1-1-77 16 R. No. 8223/57 REGD: No. M. 7567 Re. 1.00

కాగడా

*రావుగోపాలరావుతో పరకాయప్రవేశం
*తెలుగుదేశంలో పరిశ్రమ: ఒక హెచ్చరిక
*రిలీజైన చిత్రాలు: ఘాటైన సమీక్షలు
*నిప్పురవ్వలు: మాటామంతీ: వ్యాఖ్యలు

